ఇది భూస్వాములు లొంగిపోయినట్లు స్పష్టంగా విదితం అవుతున్న సందర్భంలో ఆ తీర్మానంలో పేర్కొన్నారు. చట్టం కట్టుదిట్టంగా అమలు చేయగలుగుతే తోడ చేసిన ప్రకటనలను, ఇచ్చిన హామీలను, లూ నిర్ణయం ద్వారా గానికి వమిలిచేసినట్లయిందని కూడా అందులో పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న యిట్టి వైఖరికి వ్యవసాయ కూలీలు, రైతులూ, తదితర వర్గాలవారు వ్యతిరేకతను నిరసనను వ్యక్తం చేయాలని తీర్మానంలో కోరారు. కాంగ్రెసు లోను, వెలుపలా వున్న ప్రజాస్వామిక వర్గాల వారికి యీ చట్టాన్ని కట్టుదిట్టంగా, శీఘ్రంగా అమలు చేయబడటానికి, సమైక్య ఉద్యమాన్ని సాగించాలని కూడా విజ్ఞప్తి చేయాలని కూడా ఆ తీర్మానం పేర్కొన్నది.

1972—75 మధ్య గడచిన మూడేండ్ల కాలాన్ని భూస్వాములు, బినామీ లావాదేవీలు జరిపి, చట్టం నుంచి తప్పుకొనే ప్రయత్నాలకు వినియోగించుకున్నారని కూడా ఆ తీర్మానం పేర్కొన్నది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇచ్చిన హామీలను అమలు చేసే పేరుతో అల్ప సంఖ్యాకుల హక్కులను, మహిళల హక్కులను కాపాడేందుకు గరిష్ఠ పరిమితిచట్టంలో మార్పులు చేయటం జరుగుతుందని కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశంలో, ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం కూడా, ప్రజలమనస్సులో సందేహాలను రేకెత్తించిందని తీర్మానములో పేర్కొన్నారు.

డిక్లరేషన్‌లు దాఖలు చేసే గడువును ఏ మాత్రం పొడిగించరాదని తీర్మానంలో గట్టిగా కోరారు.

తీర్మానించిన భూసంస్కరణలు కావాలని కోరే పార్టీల ప్రతినిధులతోను అటువంటి సంస్థల ప్రతినిధులతోను, ట్రిబ్యునల్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని తీర్మానంలో కోరారు.

—o:o—

అయిదవ ప్రణాళిక కాలంలో చేవులద్వారా బొగ్గు రవాణా

విశాఖపట్నం, ఫిబ్రవరి 18: రైల్వేలపై బొగ్గు రవాణాకు రద్దీని తగ్గించడానికి చేపట్టిన ప్రధాన చేవుల ద్వారా బొగ్గు తరలించే కార్యక్రమం అయిదవ ప్రణాళికాలంలో, చెప్పదగినంత మేరకు సాగించబడే అవకాశం వున్నది.

బొగ్గు రవాణా అవసరం బాగా పెరుగుతుందని భావించిన విషయమే. అందుకని చేసిన ప్రధానమైన చేవులలో, ప్రత్యేక సౌకర్యాలు ఇందు నిమిత్తం కలిగించటం జరుగుతున్నది.

బొగ్గును గనులనుంచి లోడ్ చేసే చేవులను, అక్కడనుంచి చేరవలసిన చేవులకు, అక్కడనుంచి వినియోగించబడే స్థానాలకు, రవాణా చేయటానికి సంబంధించి, వున్న మొత్తం పద్ధతులన్నిటి గురించి జనరలేషనుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి తలపెట్టినది.

హోల్డియా చేవులో, 3.5 మిలియన్ టన్నుల స్థాయిగల హాండ్లింగ్ యంత్రాంగంతో సర్వేకన్నైన "బెర్త"ను నిర్మించటం జరుగుతున్నది.

—o:o—

రాజ్యాంగం 36వ సవరణబిల్లు : 12 అసెంబ్లీలచే ధృవీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : సిక్కింకు మహారాష్ట్ర ప్రతిపత్తిని కల్పిస్తూ, పార్లమెంటు ఉభయ సభల్లో ప్రాతినిధ్యమిస్తూ తీసుకొని వచ్చిన రాజ్యాంగం 36వ సవరణ బిల్లును దేశంలో ఇంతవరకు 12 రాష్ట్రాల శాసన సభలు ధ్రువీకరించాయి.

బీహార్, హర్యానా, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒరిస్సా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్ అస్సాం, కర్నాటకశాసనసభలు ఈ ధ్రువీకరణ చేశాయి.

హర్యానా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరపరాజయం

చండీగఢ్, ఫిబ్రవరి 18 : హర్యానా అసెంబ్లీకి మెహమ్ నియోజక వర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలలో, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజ్ సింగ్ 4454 వోట్ల తేడాలో వోడింపబడి, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ హరిరూప్ ఎన్నికయ్యారు.

హర్యానా అసెంబ్లీకి రోహ్తక్ నియోజకవర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో, శ్రీ దేవీలాల్ (ఇండిపెండెంటు), ఈ సమీప ప్రత్యర్థి కాంగ్రెసుకి చెందిన శ్రీ ఇంద్రరాజ్ సింగ్‌ను 16438 వోట్ల తేడాలో వోడించి ఎన్నిక అయినారు.

రాజ్యసభలో వాగ్యుద్ధం

(1వ పేజీ తరువాయి)

విశ్వసనీయంగా సమాచారం అందినదని శ్రీ అద్వాని ఆరోపించారు.

శ్రీ హెచ్. డి. మాలీయ (కాం) మాట్లాడుతూ శ్రీ అద్వాని పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి, ప్రెస్ కౌన్సిల్ గురించి ఎంతో అభిమానం వున్నట్లు మాట్లాడుతున్నారని, కాని ఆయన పార్టీకి చెందిన 'మదర్‌లాండ్, ఆర్గనైజర్' పత్రికలు పత్రికా స్వాతంత్ర్యాన్ని దారుణంగా ఉల్లంఘిస్తున్నవని ప్రత్యారోపణ చేశారు.

ఈ పత్రికలలో వచ్చే వ్రాతలు వంటివి ఏ దేశంలోను నమకు కనిపించవని రోగగ్రస్తులైన వారు ఆ పత్రికలను చదువుతున్నట్లు కనుపడుతున్నవని అన్నారు.

వర్గీస్ విషయంలో ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరిస్తున్నదో దేశమంతా చూస్తూనే వున్నదని, మన దేశంలో పత్రికా స్వేచ్ఛకు ఈ కేసు ప్రయోగం వంటిదని అద్వాని పేర్కొన్నారు.

చిర్లాకు, వర్గీస్‌కు మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలనుబట్టి కొందరు మిత్రులు, రాజకీయ నాయకులు, ఎం. పి. ల సలహాపైనే బిర్లా, వర్గీస్‌ను బర్తరఫ్ చేశారని స్పష్టమవుతున్నదని ఏమైనప్పటికీ ఈ కేసు ప్రెస్ కౌన్సిల్ సిఫారసు అను అమలు పరుస్తానన్న హామీ వుండాలని ఆయన కోరారు.

ఆర్డినెన్సు ద్వారా ప్రెస్ కౌన్సిల్ కాల పరిమితిని పొడిగించడాన్ని అద్వాని నిరసించారు.

ఒరిస్సా శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

భువనేశ్వర్, ఫిబ్రవరి 18 : ఒరిస్సా శాసన సభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర గవర్నర్ ప్రసంగించటానికి ముందు నేడు శాసన సభలోని మితవాద కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులందరు సభనుండి బయటకు వెళ్లిపోయారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ శాసనసభలో ప్రసంగించటానికి లేవగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ బిజు పట్నాయక్ తెలిసి గవర్నర్ ఎట్ల వ్యక్తిగతంగా ప్రతిపక్షాలకు ద్వేషంలేదనీ, అయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిం, అన్ని స్థాయిలలోను అవినీతికి నలిపిన లూ ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగాన్ని గవర్నర్ చదువుతున్నారు. కాబట్టి ప్రతిపక్షాలు సభనుండి వెళ్లిపోతున్నట్లు ప్రకటించారు.

శ్రీపట్నాయక్ ప్రకటన పిమ్మట కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులందరు మూకుమ్మడిగా "తెలి ఇంక్విలాబ్ జిందాబాద్" అని నినాదాలుచేస్తూ బయటకు వెళ్లిపోయారు. వారిలో కొందరు గవర్నర్ ప్రసంగ పాఠం వాగితాలను చించివేశారు.

నాన్ బ్యాంకింగ్ కంపెనీలు పుచ్చుకునే డిపాజిట్లపై ఆంక్ష

— సుబ్రహ్మణ్యం హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : నాన్—బ్యాంకింగ్ కంపెనీల బ్యాంకింగ్ కార్యకలాపాలను అదుపుచేసేందుకు తగు చర్యలు తీసుకునే నిమిత్తం నిపుణుల సంఘం నివేదికకోసం ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్య సభలో చెప్పారు.

నాన్—బ్యాంకింగ్ సంస్థల ప్రజలవద్దనుంచి డిపాజిట్లు స్వీకరించడాన్ని నిషేధించాలని ప్రభుత్వం భావించిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు. నాన్—బ్యాంకింగ్ కంపెనీలు, కార్పొరేషను స్వీకరిస్తున్న డిపాజిట్లు విషయం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తలపెట్టిందని కూడా ఆయన చెప్పారు.

చెక్కు నాన్—బ్యాంకింగ్ కంపెనీలు చిన్న డిపాజిటర్ల వద్ద నుంచి డిపాజిట్ సేకరించి, ఆ తరువాత వారిని మోసగిస్తున్నందుకు అందోళన వ్యక్తంచేస్తూ శ్రీమతి మార్గరెట్ ఆల్వా, తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయం చెప్పారు.

బ్యాంకుల జాతీయీకరణ దృష్ట్యా నాన్—బ్యాంకింగ్ కంపెనీలను ప్రోత్సహించాలని బ్యాంకింగ్ కమీషన్ చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించలేదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఇందుకు భిన్నంగా ప్రభుత్వం ఈ సంస్థల కార్యకలాపాలను మరింత గట్టిగా అదుపు చేయాలని సంకల్పించి, నాన్—బ్యాంకింగ్ కంపెనీలను మరింత గట్టిగా అదుపుచేసే చర్యలను సూచించడానికి ఒక సంఘాన్ని నియమించిందనీ, ఆ సంఘం మార్చి మాసాంతానికి తన నివేదిక సమర్పించగలదని అశిస్తున్నామనీ, ప్రభుత్వం అనతికాలంలోనే ఆ నివేదికపై నిర్ణయం తీసుకుంటుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ఇస్లామాబాద్‌లో గత శుక్రవారం నాడు 200 మంది పాకిస్థాన్ విద్యార్థుల ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం వద్ద ఆఫ్ఘన్ వృత్తిపరక ప్రదర్శనలు జరిగినందుకు ఆఫ్ఘన్ అధ్యక్షుని గడ్డిబొమ్మను తగుల బెట్టినందుకు ఆఫ్ఘన్ ప్రభుత్వం నిన్న పాకిస్తాన్‌కు తీవ్రమయిన నిరసన తెలియ జేసింది.

శ్రీ నివర్తి ఘెరావో వార్త ఖండన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 18 : ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు జనసంఘం నాయకులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఒక ప్రకటనలో ఖాట్మిల్ చైర్మెన్ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యని ఘెరావో చేశారని ప్రచురింపబడిన వార్తను ఖండించుచున్నారు.

క్రమశిక్షణ ప్రధానంగ గల జనసంఘం చైర్మెనును ఘెరావో చేసే ప్రయత్నం చేయలేదన్నారు.

ఆనాటి సంఘటనను వివరిస్తూ శాసన మండలి సభ్యులు శ్రీ రామారావు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తుటకు ప్రయత్నించారనీ, చైర్మెన్ విముఖత చూపారనీ, శ్రీ రామారావు ప్రసంగము చేయుచుండగనే శ్రీ కృష్ణమూర్తి వారుడు బడ్జెట్ ప్రసంగము కొనసాగించారనీ అన్నారు. అంతట జనసంఘం సభ్యులందరూ చైర్మెన్ వద్దకు వెళ్లి పాయింట్ ఆఫ్ ఆర్డరును వివరించారనీ, చైర్మెన్ అప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ప్రతిపాదించుటకు అనుమతించారని ఆ తరువాత శ్రీ రామారావు ప్రతిపాదించిన పాయింట్ ఆఫ్ ఆర్డరును చైర్మెన్ రూల్ అవుట్ చేశారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో పట్టణ ఆస్తి బిల్లు ఆమోదం జరగదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: పార్లమెంటు బడ్జెటు సమావేశంలో పట్టణ ఆస్తుల పరిమితి బిల్లును ప్రతిపాదించటమయితే జరుగుతుందిగాని, ఆ బిల్లు పై చర్చగాని, ఆమోదించటం గాని జరుగదని నేడు కార్యక్రమ ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశం లో ప్రతిపాదించే మొత్తం 42 కొత్త బిల్లులలో 11 బిల్లులను పార్లమెంటు ఆమోదిస్తుంది.

—o:o—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : శ్రీ అన్వర్ అలీ డెమోక్రాట్ ఢిల్లీ పురపాలక సంఘంలోని జనసంఘ సభ్యుడు పదిమంది పార్టీ కార్యకర్తలతో కలిసి జమ్మా మసీదు ఇమామ్ విడుదల కోరుతూ రెండురోజుల ధర్నాను ప్రారంభించారు.

ఢిల్లీలో ప్రతిపక్షాలతో జయప్రకాశ్ చర్చలు పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: మార్చి 6 న ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనలో పాల్గొనే విషయంలో తమ పార్టీ శ్రేణులు పాటించే బ్యూరో సమావేశంలో నిర్ణయించగలమని మార్క్సిస్టు పార్టీ సభ్యులు నిన్న పార్లమెంటరీ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణకు చెప్పారు.

పార్లమెంటుకు ప్రభుత్వానికి మార్చి 6 న సమర్పించే బోర్డాల పత్రాన్ని కూడా తాము పరిశీలించగలమని అందరు మంత్రితో చర్చించడానికి తగు అంశాలను సూచించగలమని కూడా వారు తెలిపారు.

మార్క్సిస్టు, సోషలిస్టులు, ఆర్. ఎస్. పి. నాయకులు శ్రీ జయప్రకాశ్‌ను కలుసుకుని దేశానికి ఎదురయిన సమస్యల గురించి చర్చించారు.

దేశంలో ప్రజాస్వామ్య పతనాన్ని అత్తిముంతమయిన ప్రజా ఉద్యమం ఒక్కటే నిలువరించగలదని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

సమావేశానికి శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ హరికృష్ణసింగ్ సూర్జిత్, శ్రీ బి. టి. రణదివే (మార్క్సిస్టు) శ్రీ పి. సుందరయ్య, శ్రీ కృష్ణ చక్రవర్తి (ఎస్. యు. సి. ఐ.) శ్రీ జార్జి ఫెర్నాండెస్, శ్రీ మధులిమాయే, శ్రీ ఎస్. జి. గోరే, శ్రీ మధుదండావతే (సోషలిస్టు) శ్రీ తిరిబ్ వాదర (ఆర్. ఎస్. పి.) శ్రీ ఎస్. ఎం. జోషి (ఇం) పాల్గొన్నారు.

సి. పి. ఐ. మినహా యితర ప్రతిపక్షాల నాయకులతో శ్రీ జయప్రకాశ్ సాగిస్తున్న సమాలోచనలు నిన్న సమావేశంతో ముగిశాయి. శ్రీ నారాయణ్ నేడు పాట్నా వెళ్ళి పోతున్నారు.

—o:o—

అంతర్ జిల్లా మోసగాని అరెస్టు

నెల్లూరు, ఫిబ్రవరి 18 : అంతర్జిల్లా మోసగాడు విజయవాడకు చెందిన బంకా అచ్యుయ్య పాత్రుడును నిడదవోలేదీ సాయంత్రం ఇక్కడ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వై. రామస్వామియాదు అనుమానంపై అరెస్టు చేశారు. ట్రావెలర్ చెక్‌కోసం స్టేట్ బ్యాంకులో రు. 1900 దాఖలు చేసిన సందర్భంలో యీ అరెస్టు జరిగింది.

విజయవాడ, బాపట్ల, ఖమ్మంజిల్లా, బక్కపల్లిలో ప్రజలను మోసంచేశానని అంగీకరించాడు. సిమెంటు, ఎరువులు, స్కూటర్లు సప్లయ్ చేస్తానని చెప్పేవాడట. తాను డాక్టరునని కూడా చెప్పుకునేవాడట. (స్వ.వి.)

ఖమ్మంలో సాంస్కృతికోత్సవాలు

ఖమ్మం, ఫిబ్రవరి 18 : ఖమ్మం కళా పరిషత్‌వారు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ నాటక పోటీలు, సాంస్కృతికోత్సవాలు డా. దెబ్బరాజు గోపాలకృష్ణ ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు. ప్రజలకు వినోదాన్ని కలుగజేయడమే కాక దృక్పథంలో మార్పు సాధించడానికి నాటక కళ తోడ్పడగలదన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనల ప్రోత్సహించవలసిందిగా అయిన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పరిషత్‌వారు మహా కవి శ్రీ దాశరథికి సన్మానం చేశారు. శ్రీ దాశరథి కృతజ్ఞత తెలిపారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పర్సా శ్రీనివాసరావు మాట్లాడారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. నరసింహారావు, డా. గోపాల రెడ్డికి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ అప్పారావు అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సి హెచ్. కృష్ణమూర్తి నివేదిక సమర్పించారు.

రాయ్‌పూర్‌లో అల్లర్లు: కర్ఫ్యూ

రాయ్‌పూర్, ఫిబ్రవరి 17 : రాయ్‌పూర్‌లో నిన్న బంద్ సందర్భంగా అల్లర్లు జరగడంతో పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

మీరాకలను చెదరగొట్టడానికి పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

పోలీసుస్టేషన్‌లో రాళ్లతో దాడి చేసిన మూకను అరికట్టివేయడానికి పోలీసులు లాఠీలను బాష్పవాయువు గోళాలను ప్రయోగించడంతో 13 మంది గాయపడ్డారు. జనం విసిరిన రాళ్లవల్ల 40 మంది పోలీసు ఉద్యోగులు గాయపడ్డారు.

బంగారు గుడ్లు పెట్టే బాతు

కల్పన కంటే నిజం వింతగానే వుంటుంది. బంగారు గుడ్లు పెట్టే బాతు కోసమే అందరి ప్రయాస. మరి ఎక్కడ దొరకనిది సిండికేట్ బ్యాంక్‌లోనే లభిస్తుంది.

మీకు మేము బాతును యిస్తాము — సోషల్ సెక్యూరిటీ డిపాజిట్" ప్రతినెల బంగారు గుడ్లు పెట్టే హామీతోనే సుమండీ! నెలనెలా మీకు వడ్డీ చెల్లించబడుతుంది. ప్రతి నెల మీ చేతికి వచ్చే వడ్డీ మీ దినసరి ఖర్చులకు వుపయోగపడుతుంది. మీ డిపాజిట్లు చెక్కుచెదరవు. దీన్నే "రొట్టె విరిగి నేతిలో పడడం" అంటారు. నేడే మీ కుటుంబాని కంతటికి బంగారు గుడ్లు పెట్టే బాతు—అదే — 'సోషల్ సెక్యూరిటీ డిపాజిట్'ను మా వద్ద ప్రారంభించి మీ ఆర్థిక ఇబ్బందులను పారత్రోలండి.

★

సిండికేట్ బ్యాంక్

50 సంవత్సరముల ప్రవృద్ధి గల బ్యాంక్

హెడ్ ఆఫీసు: మణిపాల్ (కర్ణాటక రాష్ట్రం)

కె. కె. పాయ్, మేనేజింగ్ డైరెక్టర్.

వివిధ పట్టణాలలో ఉపాధి కల్పనా సమోదు కేంద్రాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 18: రాష్ట్రంలోని ఉపాధి కల్పనా కేంద్రాలు అనగా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజీలలో, జాతీయ ఎంప్లాయిమెంట్ ఎక్ చేంజి పెద్ద శ్రేణికి చెందిన వాటిలో ఒకటని, 24 వేల మంది అభ్యర్థుల పేర్లు యిందులో సమోదు అయివున్నవని, అందులో సుమారు శాతం రాజమండ్రి ఆ పరిసర గ్రామాల అభ్యర్థులు చేసిన రిజిస్ట్రేషన్‌లని, ఉపాధి, శిక్షణ విషయాల డెప్యూటీ డైరెక్టరు (హైదరాబాద్) శ్రీ పి. మోహన్ రావు నిన్న ఇక్కడ గాంధీపురంలో, సబ్—ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి ప్రారంభోత్సవ సభకి అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఈ సంవత్సరం, రెండు కొత్త సబ్—ఎక్స్‌చేంజీలు—ఒకటి మచిలీపట్నంలోను, రెండవది కొత్తగూడెంలోను— ఏర్పాటయినవనీ రాష్ట్రంలోని పెద్ద పట్టణాలలో, సబ్‌ఎక్స్‌చేంజీలను నెలకొల్పే ప్రతిపాదన కలదనీ కూడా ఆయన చెప్పారు. ఈ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీల ద్వారా సాధ్యమయినంతమటుకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టిపెట్టినది అని ఆయన పేర్కొన్నారు.

ఫ్యాక్టరీల సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహారావు అంతకు ముందు ప్రారంభోత్సవం జరిపి మాట్లాడుతూ కేవలం ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీల వలనే నిరుద్యోగసమస్య పరిష్కారం కాజాలదని అన్నారు. తగిన ఉద్యోగాలు సంపాదించటానికి నిరుద్యోగులు అవకాశాన్ని మాత్రమే వాటివలన లభ్యం అవుతుందన్నారు. వనం ఉత్పత్తిని ఎక్కువగా పెంపొందించితే తప్ప ప్రజల సమస్యలకు అవసరాలు తీర్చలేమని అన్నారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య యీ ఎక్స్‌చేంజికి ప్రారంభోత్సవం చేయవలసి వున్నది గాని, మంత్రి రాకపోవటం జరిగినేటు.

రీజినల్ ఎంప్లాయిమెంటు ఆఫీసర్ (నిజామాబాద్), శ్రీ టి. రామమూర్తి స్వాగతంపలికారు.

జిల్లా ఉపాధి వ్యవహారాల అధికారి (రాజమండ్రి) శ్రీ భాస్కర్ వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో పాల సరఫరా ఏర్పాట్ల విస్తరణ

రాజమండ్రి, ఫిబ్రవరి 18: నలభై సంవత్సరాల క్రిందట నెలకొల్పబడిన రాజమండ్రి పాడి పరిశ్రమ దేశ ఉత్పత్తులను మార్కెట్ చెయ్యడంతోబాటు త్వరలో ఇక్కడ అమర్చిన్నలు పాలను విక్రయించే ఒక బూత్ నిలకొల్పబడుతుందని ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ సంచాలక డైరెక్టర్ డాక్టర్ సంజీవరెడ్డి మొన్న యిక్కడ ఒక మార్కెటింగ్ ఆఫీసు ప్రారంభోత్సవం చేస్తూ తెలియజేశారు.

50 వేల లీటర్ల పాలు గల పాడి కేంద్రం త్వరలో నిజాం పట్నంలో నెలకొల్పబడగలదు అయిన అన్నారు.

మార్కెటింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, నెయ్యి, పాలపొడి, ఐస్‌క్రీం, సుగంధం పాలవంటి ఉపఉత్పత్తులు కూడా ఈ ఆఫీసులో విక్రయించబడగలవని చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. నాగభూషణం సభకు అధ్యక్షత వహించారు.

(స్వ.వి)

సమస్తిపూర్‌బాంబు పేలుడుపై పార్లమెంటరీ దర్యాప్తు: జనసంఘం తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ఎల్. ఎన్. మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు పేలుడు సంఘటన గురించి దర్యాప్తు జరుపడానికి అన్ని పెద్ద పక్షాల ప్రతినిధులతో కూడిన ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని కోరుతూ జనసంఘం ప్రతిపాదించిన తీర్మానాన్ని నిన్న లోక్‌సభలో సభాపతి శ్రీ బి. ఎస్. ధిల్లాన్ చర్చకు అనుమతించారు.

చర్చ తేదీని మాత్రం యింకా నిర్ణయించలేదు. సమస్తిపూర్ బాంబుపేలుడు సంఘటన వెనుక ఏదయినా ముఖ్య ప్రమేయం వున్నదా లేక పాలకపక్షంలో వర్గతగాదాలు ఇందుకు కారణమా, మిశ్రాకు సైద్య సహాయం ఆలస్యంతగా లభించినదా లేదా అన్న విషయాలను పార్లమెంటరీ సంఘం పరిశీలించాలని తీర్మానంలో పేర్కొన్నారు.

హేయమయిన బాంబు పేలుడు సంఘటన గురించి పార్లమెంటరీ సంఘం కూలంకషంగా దర్యాప్తు జరిపి నెలలోజులోగా పార్లమెంటుకు తన నివేదికను సమర్పించాలని తీర్మానంలో సూచించారు. జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్, మరో ముగ్గురు జనసంఘం సభ్యులు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

—o:o—

విజయవాడలో రు. 22 వేల విదేశీ లవంగాలు పట్టివేత

విజయవాడ, ఫిబ్రవరి 18 : సెంట్రల్ ఎక్సయిజు అధికారులు నిన్నటికక్కడ రైల్వే పార్సిల్ బుకింగ్ కార్యాలయంలో 22500 రూపాయిల విలువజేసే 75 కిలోల విదేశీ లవంగాలను వశపరచుకొన్నారు.

సెంట్రల్ ఎక్సయిజు సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎస్. నారాయణ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్‌లు షేక్ అబ్బాస్, సి. హెచ్. రామరాజు జి. బలరామయ్య, సి. ఆర్. జి. శంకర్ శాస్త్రి తనిఖీ చేస్తున్నారు.

కాశ్మీర్ వ్యవహారం: ఢిల్లీలో ఉన్నతస్థాయి సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి యిక్కడ తన ఉన్నత సహోదరులతో కాశ్మీర్ వ్యవహారం గురించి సమాలోచనలు జరిపారు.

రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కాశ్మీర్ గవర్నర్ శ్రీ ఎల్. కె. జా, విదేశీ వ్యవహారాల విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ జి. పార్థసారథి, ప్రధాని కార్యదర్శి ప్రొఫెసర్ పి. ఎన్. ధార్, జేక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎ. కె. ముఖర్జీలతో ప్రధాని 45 నిముషాలపేపు మాట్లాడారు.

ఈ సమావేశం అనంతరం శ్రీ పార్థసారథి. కాశ్మీర్ ప్లెబిస్సైట్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ మీర్జాఅఫ్జల్‌బేగ్‌తో మాట్లాడారు.



మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ఎస్. బి. చవాన్

బ్రిటన్. రష్యాల మధ్య సత్సంబంధాలు: మాస్కోలో ఒప్పందం

మాస్కో, ఫిబ్రవరి 18 : ప్రపంచ సమస్యలపై నిరంతరం రాజకీయ సంప్రతింపులు జరుపడానికి, వైజ్ఞానిక సంబంధాలు అభివృద్ధి చేసుకోడానికి రష్యా, బ్రిటన్‌ల మధ్య కుదిరిన ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి.

దీనిపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌లు సంతకాలు చేశారు. విల్సన్ గల అయిదు రోజులుగా ఇక్కడ సోవియట్ నాయకులతో చర్చలు జరిపారు.

1971లో బ్రిటన్ ప్రభుత్వం గూఢచారి చర్యల ఆరోపణపై లండన్ నుంచి 105 మంది సోవియట్ అధికారులను బహిష్కరించిన తర్వాత, తిరిగి ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు దెబ్బతినడం ఇదే ప్రథమం.

చర్చలలో సోవియట్ సభ్యునికి బ్రెజ్నెవ్, బ్రిటన్ సభ్యునికి విల్సన్‌లు నాయకత్వం వహించారు.

అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించాలన్న ఒక సంయుక్త ప్రకటన మీద కూడా వీరిద్దరు సంతకాలు చేశారు.

నిరాయుధీకరణకు తాము పట్టుదలతో కృషి చేయగలమని వారు పేర్కొన్నారు.

అన్ని రకాల అణుపేలుడు పరీక్షలను నిలిపివేయాలని కూడా వారు తమ ప్రకటనలో కోరారు.

రాయ్‌పూర్‌లో నిషేధాజ్ఞలు

రాయ్‌పూర్, ఫిబ్రవరి 18 : రాయ్‌పూర్‌లో నిన్న బంద్ సందర్భంగా అల్లర్లు జరగడంతో పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

మీరాకలను చెదరగొట్టడానికి పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

పోలీసుస్టేషన్‌లో రాళ్లతో దాడి చేసిన మూకను అరికట్టివేయడానికి పోలీసులు లాఠీలను బాష్పవాయువు గోళాలను ప్రయోగించడంతో 13 మంది గాయపడ్డారు. జనం విసిరిన రాళ్లవల్ల 40 మంది పోలీసు ఉద్యోగులు గాయపడ్డారు.

ఢిల్లీ లాటరీస్

Lottery / E—10 / 75 తేది 14 ఫిబ్రవరి 1975

ఢిల్లీ లాటరీలకు చెందిన అరవై నాల్గవ డ్రా 14ఫిబ్రవరి1975 సా.5—30గంటలకు ఎన్.డి.ఎం.సి.హాలు, పార్లమెంటువీధి, న్యూఢిల్లీలో తీయబడి క్రింద్రినిరితములు ప్రకటించబడినవి.

మొదటిబహుమతి:—రు. 1,00,000 S—205879(లేక రు 50000 మరియు దక్షిణఢిల్లీలో 1 ఎంబజ్ ఫ్లాటు)

రెండవ బహుమతి:— రు. 25000 (లేక న్యూయార్క్‌కు ఒకజంటకు రిటర్న్ ఏర్ టికెట్, టి.సి. సెట్టు లేక రిఫ్రిజిరేటరు) O. 237314

మూడవ బహుమతి:— 5— రు. 4000 లేక టి. వి. సెట్టు.

O—123735 P—145391 Q—194910 R—197273 S—202120

నాల్గవ బహుమతి:—5—రు

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. అష్టమి: 1975 వ సం. ఫిబ్రవరి 19 బుధవారం బుధ: శు. అష్టమి: రా. 1.08 వర్జ్య: రా. 7.35, దుర్ముహూర్త: రా. 7.06 మొదలు 8.46 వరకు.

1975 వ సం. ఫిబ్రవరి 20 గురువారం గురు: శుద్ధ నవమి: రా. 12.30 రోహిణి రా. 7.45, వర్జ్యం: స. 11.42 మొదలు 1.19 వరకు. రా. 1.13 మొదలు 2.46 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొసరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నని యేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. అష్టమి: బుధవారం

రాష్ట్రపతి ప్రసంగం

—:o:—

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో మొన్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగిస్తూ, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితాలపై సంతృప్తి వెల్లడించారు. ఈసంతృప్తి శివలంనిరాధారమైనది కాకపోవచ్చు. ద్రవ్యోల్బణ ప్రభావం ఉపశమించి, ధరలుతగ్గ కపోయినా నిలకడగా ఉండటానికి ఈ చర్యలే కొంత కారణం అయితే కావచ్చు. కాని అంతమాత్రం చేత పరిస్థితి, సరిఅయిన దారిలో పడి మెరుగవుతున్నదనిఅనుకోలేము. ద్రవ్య సంబంధమైన చర్యలవల్ల డబ్బుకు కొంత ఇబ్బంది ఏర్పడి దాని ప్రభావం ధరలపై కన్పిస్తున్న మాట నిజమే అయినా, వస్తువుల గిరాకీ — సప్లయిల మధ్య వ్యత్యాసం తగ్గినట్టే మీ లేదు. కొన్ని ముఖ్యమైన రంగాలలో ఈ వ్యత్యాసం అధికంగా ఉన్నట్లు రాష్ట్రపతే అంగీకరించారు. గిరాకీ—సప్లయిల పరిస్థితి సహజ పద్ధతిలో సర్దుబాటు అవడానికి తోడ్పడలేని ఏ చర్యలు తీసుకున్నా, తాత్కాలిక ఉపశమనం తప్ప అసలు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని సమకూర్చ లేవు

మన దేశంలో ధరలు పెరగడానికి వ్యవసాయ పారిశ్రామికాది రంగాలలో ఉత్పత్తి పడిపోవడం, అవసరానికి మించి అధికంగా డబ్బు చలామణీలోకి రావడం ఈ రెండు ప్రధాన కారణాలు. అలి తక్కువగా ఉన్న వస్తువులను, అత్యధికంగా ఉన్న డబ్బు వెంటాడుతున్నదంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ప్రభుత్వం ఈ రెండింటిలో ఒక కారణాన్ని అంటే అధికంగా ఉన్న డబ్బు చలామణిని—తొలగించడానికి ప్రయత్నిస్తూ, ఆ ప్రయత్నంలో భాగంగా ఆదాయాలపైనా, డివిడెండ్లపైనా పరిమితి పెట్టడం, అదనపు వేతనాలను స్థంభింపచేయడం మొదలైన చర్యలు తీసుకున్నది ఈ చర్యల ప్రభావం ద్రవ్యోల్బణంపైనా, ధరలపైన కొంత లేకపోలేదు. కాని పరిస్థితి పూర్తిగా చక్కబడాలి అంటే ఈ చర్యలతోపాటు, ఉత్పత్తిని పెంచే ఏర్పాట్లు కూడా చాలా అవసరం. ప్రభుత్వ రంగం పరిశ్రమల పరిస్థితి బాగున్నదని, బొగ్గు ఉత్పత్తి, విద్యుదుత్పత్తి మెరుగైనదని, బొంబాయి హైలో త్రవ్వకాల వల్ల నూనె ఇబ్బంది కూడా తీరవచ్చునని సంతృప్తి పడితే చాలదు. ఆహారధాన్యాల కొరత తీరకుండా, ఈఏడు రు 800 కోట్ల విలువ మేరకు దిగుమతులు చేసుకోవలసిన స్థితి ఏర్పడ్డప్పుడు మిగతా రంగాలలో ఎంత అభివృద్ధి సాధించామని చెప్పుకున్నా రాణింపునకు రాదు. 75 76 ప్రణాళికలో వ్యవసాయం, ఇరిగేషన్, విద్యుత్తు, రసాయనిక ఎరువుల విషయమై అత్యధిక శ్రద్ధ వహిస్తామని రాష్ట్రపతి చెబుతున్నారు. కడచిన నాలుగు ప్రణాళికలలోనూ వ్యవసాయానికే అత్యధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది. అయినా కొరత కొరతగానే ఉన్నదంటే లోపం ఎక్కడో తెలియదు. కనీసం వచ్చే రెండు మూడేళ్లలోనైనా ఆహార స్వయం సమృద్ధి సాధించేందుకు గట్టి కృషి చేయగలిగితే, మిగతా రంగాలలో అభివృద్ధి సులభమై దాని ప్రభావం ఒక్క ధరలపైనేగాక మొత్తం ఆర్థికవ్యవస్థపై ఉండితీరుతుంది. రాష్ట్రపతి కీలకమైనదిగా చెప్పే 75—76 కేంద్ర బడ్జెట్ అధికోత్పత్తికి ఏ విధంగా తోడ్పడగలదో 'ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడానికి'అబడ్జెట్ నిర్దేశించగల'దృఢమైన పురోగతి మార్గం' ఎటువంటిదో వేచిచూడాలి.

బీబీనగర్ - నడికుడి రైలు మార్గ నిర్మాణం: రాష్ట్రమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : బీబీనగర్—నడికుడి రైలు మార్గం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఈ యేడాది కోటిరూపాయలు కేటాయించగలదని ఆశిస్తున్నట్లు రోడ్లు, రహదారుల శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు ఇవ్వాల ఉదయం శాసన సభలో చెప్పారు.

శ్రీ ఎన్ శ్రీనివాసులరెడ్డి (ఎన్ డి. ఎన్) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ సందర్భంలో ఎక్కువ నిధులు రాబట్టడానికి, రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులకు అన్ని వివరములు ఇవ్వబడినవని అన్నారు.

ఈ మార్గంలో వంతెనలు, రైలు స్టేషన్లు ఎక్కడ నిర్మించాలనే సాంకేతిక విషయ సేకరణ జరుగుతున్నదని, జూలైనాటికి అది ఖరారు అయ్యాక, నిర్మాణం పని ప్రారంభమవుతుందని శ్రీ వెంకట్రావు తెలిపారు.

1979 ఏప్రిల్ 2వ తేదీకి బీబీనగర్ నడికుడి రైలుమార్గ నిర్మాణం పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

1974—75 సర్వే నిమిత్తం పది లక్షల రూపాయలు మంజూరు చేయబడినవని మంత్రి చెప్పారు.

—:o:—

బెంగుళూరు, ఫిబ్రవరి 18 : 31 మంది సభ్యులుగల తుంకూర్ పురపాలక సంఘం ఎవరిలో ఏ ఒక్క పార్టీకి అవసరమైనంత మెజారిటీ బలం లేదు. ఇండిపెండెంట్లు బలం కావటంతో పుంగా వుంది.

ప్రపంచ తెలుగు మహాసభలు

ఇంత కాలానికైనా ప్రపంచ తెలుగు మహాసభలను జరుపుటకు నిశ్చయించబడి యుండుట ముదావహము. ఎంతో చల్లనైన వార్త. ఇంతే కాక, ఆంధ్ర ప్రభుత్వమువారే ఈ మహాసభలను ప్రభుత్వస్థాయిలో జరుపుటకు కృతనిశ్చయులై, తగిన ప్రయత్నములు గావించుట మరింత హర్షదాయకము. గౌ. ఆంధ్ర ముఖ్యమంత్రి గారును, విద్యామంత్రిగారును, తదితర మంత్రివరులును ఈ విషయమున ప్రత్యేకమైన శ్రద్ధ వహించి యుండుట యావదాంధ్ర జాతికి సంతోషకరమయిన విషయము. ముఖ్యముగా మన విద్యామంత్రి గారైన శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారు శ్రమయనక, వినుగెరుగక, సాటిలేని యుత్సాహములో, పట్టుదలతో అహర్నిశలు కృషి చేయుచు, అనేక నగరాలలో ఆయా తెలుగు సంఘములను సందర్శించి తెలుగు ప్రజలను కలసి, వారిలోనొక నూతనోత్సాహాన్ని, ఆశాభావాన్ని రేకెత్తిస్తూ యెచ్చటెచ్చటనూ ఆంధ్రత్వమును తొణికిసలాడజేస్తూ యుండుట మిక్కిలి ప్రశంసనీయమైన విషయము.

ఈలాంటి మహాసభలను, సమావేశాలను భారత దేశంలోని తక్కిన రాష్ట్రాలకంటే మొట్టమొదటనే తెలుగువారు నిర్వహించుచుండుట మనకు, కాని, దురదృష్టమువలన తెలుగువారు మెరుకజిక్కు చుండుట బాధాకరముగానున్నది. స్వతంత్ర భారతమున తెలుగువారు ఇకనైనను చకమత్యంతోను, భాషాభిమానముతోను, ఉత్సాహముతోను ముందడుగువైచి, ఆంధ్రజాతి గౌరవమును, బలమును, ప్రాముఖ్యమును పెంపొందింపజేసికోవలసియున్నది. ఈ ఆశయసిద్ధికి ప్రపంచ తెలుగు మహాసభలెంతో తోడ్పడగలవు.

భారతదేశమందన్ని ప్రాంతాలలోను తెలుగు వారున్నారు. ముఖ్యముగా మన ఇరుగుపొరుగు ప్రాంతాలగు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో దాదాపు 75 లక్షల వరకు తెలుగువారున్నారు. ఆ తర్వాత ఖండాంతరములలోనున్నారు కాని వీరొకరికొకరు సంబంధములేక. నిడివిడిగా నెవరికి వారెయనువాతిరే యన్నట్లున్నారు. ఈలాటి పరిస్థితులలో వివిధ ప్రాంతములందుండు ఆంధ్ర నాయకులను వారి

కె. ఎస్. కోదండరామయ్య

ఎం. ఎల్. ఏ.

ప్రతినిధులను ఒక వేదికమీదికి దెచ్చి తెలుగు వారంతా నొకే కుటుంబము వారన్న భావమును నెలకొల్పుటకే తెలుగు మహాసభలెంతో యుపయోగకరముగ నుండును.

మాతృ భాషలో విద్యనభ్యసించుటకును దాని నభివృద్ధిగావించుకొనుటకును తమ వ్యక్తిత్వ మును నిలబెట్టుకొనుటకును రాష్ట్రేతరములందున్న తెలుగువారు పడుచుండిన నరకబాధలను గ్రహించుటకు కూడా యీ సభలుపయోగపడగలవు. రాష్ట్రేతరాంధ్రులనుభవించుచుండు బాధలు రాష్ట్రాంధ్రులలో చాలా మందికి తెలియవు.

ముఖ్యముగా భాషా ప్రాతిపదికను మీద నేర్పడిన తెలుగు ప్రభుత్వ మొనరించవలసియుండు మహత్తర కార్యభారము మరియొకటి గలదు. అది, భాషా దోషణము, దాని అభివృద్ధి, ఆంధ్ర సంస్కృతి పరిరక్షణము మరియు ఆంధ్ర వ్యక్తిత్వ వికాసము. ఈ కార్యముల నత్యంతోత్సాహముతోను, పట్టుదలతోను జేయుటమీదనే జాతియైక్యమత్యము, సుస్థిరత, ప్రేమానుబంధమునుండగలదు. గత కొంచెములో తెలుగు భూమిని పాలించిన రాజరాజనరేంద్రుడు, ఆంధ్రభోజుడైన శ్రీకృష్ణదేవరాయలు మహోన్నతులతో నొకవంక రాజ్యమును పాలించుచు, మరియొక ప్రక్క ఆంధ్ర భాషను, ఆంధ్ర సాహిత్యమును ప్రేమించి గౌరవించి, వర్ధిల్లజేశారు. అందువల్లనే వారి పవిత్రనామధేయములు, చరిత్రలు నేటికిని శాశ్వతముగా, తేజోవంతముగా విరాజిల్లుచున్నవి. ఈ యాదర్శములను ప్రభుత్వమువారు ముందుంచుకొనవలయును.

తెలుగువారి కత్యంత ముదమునుగూర్చు పండుగరోజైన ఉగాదినాటినుండియే ఈ మహాసభలు ప్రారంభమగునటుల ప్రభుత్వము వారు నిశ్చయించి యుండుట చాలా సముచితముగానున్నది. ఇది యొక సాహిత్య వసంతోత్సవము. ఈ యుత్సవములను ఆంధ్రుల కీర్తి పతాకమును దిగంతముల రెపరెపలాడించిన కాకతీయ రాజ్యాంతర్గత మగు భాగ్యనగరములో జరుగుట ప్రావీణాంధ్ర వైభవ మధుర స్మృతులను హృదయములలో రేకెత్తించి, ఆనందోత్సాహములతో ముంచెత్తగలదు. ఈ మహాప్రయత్నములో ఆంధ్ర ప్రజలందరు ఆంధ్రప్రభుత్వమువారికి హృదయపూర్వకముగా దోడ్పడవలసియున్నది. ఆంధ్రదేశము స్వతంత్ర భారతములో నాదర్శప్రాయముగ వెలుగుగాక! ఆంధ్రభాషతన పూర్వవైభవమును, గౌరవమును గడించుకొని విరాజిల్లుగాక!!

వచ్చే ఏడాదికూడా భారత్‌కు ఇరాక్ నుంచి ముడి చమురు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : 1975—76 సంవత్సరంలో భారత దేశానికి ముడి చమురు సరఫరా చేయడానికి ఇరాక్ అంగీకరించింది.

ఇందుకు సంబంధించిన షరతులపై చర్చలు జరుగుతున్నాయని పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోక్ సభలో శ్రీయుతులు అర్జున్‌సేతీ, శ్రీ ఎన్. ఎస్. సోషి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీయుతులు సేతీ, హెచ్. సి. కచ్‌వాయ్ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ 1975—76 లో కూడా గత సంవత్సరంలో మాదిరిగానే ఇరాక్ నుంచి 28 లక్షల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకోవాలని భారతదేశం తలపెట్టినదనీ, దేశఅవసరాలకు ఇతరచోట్ల నుంచి కూడా ముడిచమురు దిగుమతులు అవసరం కాగలవనీ అన్నారు.

విదేశీచమురు కంపెనీలకు చెందిన చమురు శుద్ధి కర్మాగారాలలో కొంతముడిచమురు శుద్ధిచేయించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యను శ్రీ మాలవియా సమర్థించారు.

శ్రీ వసంత్‌సాతే తదితరులు అడిగిన ప్రశ్నలకు, అనుబంధ ప్రశ్నలకు ఆయనప్రత్యుత్తరమిస్తూ, ఈ సంధానసరిగాచేడమో, విదేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకొనడమో ప్రభుత్వం తెల్పుకోవలసి వచ్చిందనీ తెల్పారు. ఈ పద్ధతి చాలా అయినదనీ, ముడిచమురు శుద్ధి చేయడానికి ఈ నూనెశుద్ధి కర్మాగారాలు టన్నుకు రు. 20 లు చొప్పున ప్రతిఫలం పుచ్చుకుంటున్నాయనీ, ఇది ఏమంత ఎక్కువ కాదనీ ఆయన వివరించారు.

శ్రీయుతులు బి.ధనుస్‌కర్, ఇంద్రజిత్ గుప్తా, పి. వెంకట సుబ్బయ్య, జ్యోతిర్మయి బాసు, ఎస్. కె. పి. పాట్నీ పుంఖాను పుంఖంగా అడిగిన ప్రశ్నలకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ 1973—74 లో భారత్ చమురు సంస్థ లాభాలు అంతకుముందు సంవత్సరంలో కంటే సుమారు నాలుగైదు కోట్ల మేరకు తగ్గాయని అంగీకరించారు.

వడ్డీరేటు, నిర్వహణాఖర్చులు, ఇతర ఖర్చులు పెరగడం, అరుగు తరుగుల క్రింద పెచ్చు మొత్తం తీసివేయడం ఇందుకు కారణమన్నారు.

బొంబాయి సమీపంలో సముద్రగర్భం నుంచి పొందిన సుమారు 10 లక్షల టన్నుల ముడిచమురు 1976—77 సంవత్సరం నుంచి ఉత్పత్తి చేసేందుకు చమురు ఇంధన వాయువు సంఘం చర్య తీసుకుంటున్నదని శ్రీ మాలవియా తెల్పారు.

బొంబాయి సమీపంలోని సముద్ర గర్భంలో ఇంతవరకు త్రవ్వినట్టి మూడు బావులలో చమురు లభ్యమయ్యే అవకాశాలు బాగా కనిపించినవన్నారు.

—:o:—

ఎం. పి. విధాన సభలో జయప్రకాశ్ అనుకూల నినాదాలు

భోపాల్, ఫిబ్రవరి 18 : మధ్య ప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశంనిన్న ప్రారంభమయినప్పుడు, కొత్తగా ఎన్నికయిన జనసంఘం సభ్యుడు శ్రీ బాబూలాల్ గౌర్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో జయప్రకాశ్ అనుకూల నినాదాలు చేయబడ్డాయి. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జిందాబాద్ వంటి ఆ నినాదాలు ప్రధానంగా జనసంఘం సభ్యులనుంచే వచ్చాయి.

—:o:—

సమస్తిపూర్ కేసు : 14 మంది అరెస్టు

పాట్నా, ఫిబ్రవరి 18 : శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, మరి యిద్దరి మృతికి కారణమయిన సమస్తిపూర్ బాంబు ప్రేలుడుకేసు సందర్భంగా యింతవరకు 14 మందిని అరెస్టు చేయడం జరిగిందని పరిశ్రమల మంత్రి శ్రీ చంద్రశేఖర్ నిన్న బీహార్ శాసనసభలో ఒక సభ్యుని ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు విడమకుండా ఒత్తిడి చేసినప్పటికీ అరెస్టయిన వారి పేర్లు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

రసాయన శాఖ అధికారులపై ఆరోపణలు: గణేశ్ ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : పెట్రోలియం రసాయనాల మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న కొందరు ఉన్నతాధికారులు, భారత్‌లో పని చేస్తున్న విదేశీ మందుల కంపెనీల పట్ల అనుచితమయిన పక్షపాతం చూపుతున్నారన్న ఆరోపణలను పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయమంత్రి శ్రీ కె. అర్. గణేశ్ నేడు లోక్‌సభలో గట్టిగా ఖండించారు.

శ్రీ ప్రసన్నభాయ్‌మెహతా(సంస్థాకాంగ్రెస్) ఈ ఆరోపణలు చేశారు. ఈ అధికారుల చర్యల వల్ల భారతీయ మందుల కంపెనీలు విదేశీ కంపెనీలతో గట్టిగా పోటీ చెయ్యలేకపోతున్నాయని ఆయన అన్నారు.

భారతీయ మందుల పరిశ్రమలో శక్తిమంతమయిన విదేశీరంగం పనిచేస్తున్న మాట నిజమేనని ఆయన చెప్పారు. అయితే ఉన్నత ప్రమాణాలు గల మందులను, చౌక ధరలకు భారతీయ సంస్థలు ఉత్పత్తిచేసేందుకు సర్వవిధాల ప్రోత్సాహ మివ్వడం ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు.

విశాఖపట్నం జిల్లా హరిజన సంక్షేమ నిధులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18 : విశాఖ జిల్లాలో హరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులు జిల్లా పరిషత్ సక్రమంగా ఖర్చు చేయలేదని ఫిర్యాదు చేస్తూ విశాఖజిల్లాలోని నలుగురు ప్రముఖ హరిజన నాయకులు ఇవాళ ఒక ప్రకటన చేశారు. ప్రకటనపై మాజీ హరిజన శాసనపరిషత్ సభ్యులు శ్రీ గుడివాడ అప్పల్నాయిడు, జిల్లాఆది ఆంధ్ర కేంద్ర సంఘం కార్యదర్శి, ఉప్పాడ సింహాద్రి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. అర్జునరావు, శ్రీ బి. ఏ. నరసింగరావు సంతకాలు చేశారు.

తేయాకు పరిశ్రమ జాతీయీకరణ ప్రసక్తి లేదు: మంత్రిస్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : తేయాకు పరిశ్రమను జాతీయంచేసే ప్రసక్తి లేదని వాణిజ్య శాఖ మంత్రి ప్రొఫెసర్ డి. పి. ధర్ ఇవాళ పార్లమెంటు రాజ్యసభలో స్పష్టం చేశారు.

తేయాకు పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వెంటనే ఆ పరిశ్రమను జాతీయం చేయడం తప్పనిసరి అని ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ మంత్రి అన్నారు. "మేము ఈ సమస్యలను సౌజన్యంగా పరిశీలించాము. జాతీయీకరణ ఈ దశలో తేయాకు పరిశ్రమ సమస్యల పరిష్కారానికి తగిన మార్గంకాదని భావిస్తున్నాము" అని ఆయన వివరించారు.

43 తేయాకు తోటల పరిస్థితి ఆర్థికంగా బాగాలేదని సవివరంగా పరిశీలన జరిపిన అనంతరం ప్రభుత్వం తెలుసుకున్నదని శ్రీ ఛటోపాధ్యాయ శ్రీ ఎస్. ఆర్. చౌధురీ (కాంగ్రెసు) కి తదితరులకు చెప్పారు. వీటిలో 25 తోటల పరిస్థితిని మెరుగుపరచవచ్చునని, వీటిలో పరిస్థితి బాగా అధ్వాన్నంగా ఉన్నదనీ, మిగతా 11 తోటల పరిస్థితిని ఇంకా పరిశీలించలేదనీ వివరించారు.

ఈ 25 తేయాకు తోటల మేనేజుమెంటును స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వంనిర్ణయించుకున్నదనీ, వీటిని ప్రభుత్వ రంగం సంస్థలకు, సహకార సంస్థలకు సమ్మతమైన, ఆర్థికంగా పటిష్టమైన ఇతర సంస్థలకు ఇవ్వడం జరుగుతుందనీ మంత్రి తెల్పారు.

—:o:—

మధ్య ప్రదేశ్‌లో త్వరలోనే బీహార్‌లో మాదిరి ఉద్యమం

ఇండోర్, ఫిబ్రవరి 18 : అనుకున్నదానికంటే చాలా ముందుగానే మధ్య ప్రదేశ్‌లో బీహార్ ఉద్యమంవంటి ఉద్యమం ప్రారంభం కాగలదని సర్వోదయ నాయకుడు ప్రొఫెసర్ శాకుర్ దాస్ బాంగ్ నిన్న ఇక్కడలన్నారు.

మధ ప్రదేశ్‌లో జరిపిన పర్యటన ఫలితంగా తమకి అభిప్రాయం కలిగిందనీ, ప్రజలు పెక్కు సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నదనీ, అందువల్ల అసంతృప్తి వ్యక్తమయ్యే సూచనలు కనిపిస్తున్నాయనీ ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో అన్నారు.

"ప్రజాప్రభుత్వం" గూర్చి ప్రజలకు గల అభిప్రాయాన్ని వివరిస్తూ, ప్రజల అవసరాలకు, అభీష్టాలకు అనుగుణంగా అవి రూపొందుతుందనీ, అలాంటి ప్రభుత్వం ప్రజల స్వచ్ఛంద సేవలను పొంది, కనీస ఖర్చులో పనిచేస్తుందని ఆయన తెల్పారు.

—:o:—

బాలికపై అత్యాచార యత్నం వైద్యవిద్యార్థికి 15 రోజులు శిక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 18 : పదవ తరగతి చదువుతున్న ఒక బాలికపై పట్టపగలు ఆపహరం తలపెట్టినందుకు మూడవ సంవత్సరం వైద్య విద్యార్థికి మూడవ అదనపు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ కె. శ్రీహరి నిన్న 15 రోజుల కారాగార శిక్ష విధించారు.

ఆ విద్యార్థిని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశాయి బాబా అరెస్టు చేసి కేసు పెట్టారు.

కర్నూలు కళాశాల

అయ్యా, మా కర్నూలు విద్యార్థులు మరం హాస్టల్ రేట్లు తగ్గించవలసినదిగా సమ్మె చేయుచున్నారు. ఇప్పటికి సమ్మె ప్రారంభమయి వారం రోజులు అయినది. కాని ఎన్నరుసు (జిల్లా పెద్దలు) ఎలాంటి పరిష్కారము చేయలేదు. ఇటు 10వ తరగతి విద్యార్థుల పాఠములు పూర్తిగాక, ఇటు ఇంటర్ విద్యార్థుల పాఠములు పూర్తిగాక చాల బాధపడుచున్నారు. హాస్టల్స్‌మాత్రం చూచుటకు అందముగా కట్టించి ఎయిర్ కండిషన్ అంటు ఏవేవో క్రొత్త పద్ధతులు పెట్టి రేట్లు మాత్రం అకాశానికి అంటునట్లు పెంచారు. ఇది ప్రక్క గ్రామముల నుండి చదువుకొనుటకు వచ్చిన విద్యార్థులకు చాల కష్టముగా ఉన్నది. కనుక ప్రభుత్వమువారు ఏదో ఒకటి పరిష్కారము చేయవలసినదిగా కోరుచున్నాను.

పి. శ్రీరామ్, ప్రథమ ఇంటర్, సైన్సు గ్రూప్, ఇంగ్లీషు మీడియం, కోల్స్ బానియర్ కాలేజి, కర్నూలు.

ఎంత జమ ఉంది?

అయ్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థవారు యేండ్ల తరబడి "ఎంప్లాయిస్ ప్రావిడెంటుఫండు" (ఇ. పి. ఎఫ్) అను పొదుపు ఉద్యమాన్ని కొనసాగించుచున్నారు. దానిప్రకారము సంస్థలోని ప్రతి కార్మికుని వేతనము నుండి రూపాయకు 8 పైసలు చొప్పున మినహాయించి, మిగిలిన బేతమునే వారికి యివ్వటం జరుగుతూయున్నది.

ప్రారంభించిన క్రొత్తలో ప్రతి కార్మికుని ఖాతాలో ఎంతెంత జమ అయినది. సంస్థవారు వేసిన సొమ్ముతోపాటు, మొత్తము పై వచ్చు వడ్డీ మొదలగు వివరాలతో ప్రతి సంవత్సరాంతమున ప్రతి కార్మికునికి రసీదులు (ఇ. పి. యఫ్. స్లిప్పులు) అందుచుండెడివి. కాని యిప్పటికి సుమారు ఆరు సం.ల నుండి అవియన్నియు మానివేసినారు సంస్థవారు.

ఈ మధ్యలో కార్మికుల వేతనము పెరుగుతున్న ధరల దృష్ట్యా ముప్పైన్నడూ తెలియని డాక్టర్లు సత్రికా ముఖంగా తెలియజేసి సంఘంలో అనాదిగా వున్న ఆపోహలు తొలిగింపు చేయుకోరుచున్నారు.

క్రిష్ణంసెట్టి మాణిక్యారావు, పరుచూరు, ప్రకాశం జిల్లా.

రచయితల సభ ఏమిటీ?

అయ్యా, నేటి స్త్రీ దశాబ్దాల నాటి స్త్రీ కాలేదు. నేడు నూతనమైన 'విశాఖ పుత్రుల' వారి. "పయనం— నునుపులు" చిత్రములో హీరోయిన్‌గా నటిస్తున్నాడు. అంది యీ ఫొటో తార.

తమిళ అసలు పేరు వాణి. వూరు చెన్నై. "అయ్యారి సీతారామరాజు" "నాగభైరవ", "ప్రేమ వ్యూహం" లాంటి పెక్కు నాటకాలలో నటించి నటనానుభవం సంపాయించింది. "నాగభైరవ" లోని పాత్రకు జగ్గయ్య ప్రశంస లందుకుంది.

"అభిమానవంతులు" చిత్రం ద్వారా తెర ప్రవేశం చేసింది. అదిలోనే మహానటుడు యస్వీరంగారావు గారి దీవెనలందుకుంది. భరత నాట్యం బాగా వచ్చు. కథకలీ, వెస్టర్న్‌నృత్యాల్లో మాంచి ప్రవేశం వుంది. అన్ని హంగులు వున్నాయి కాబట్టే వెంట వెంటనే చిత్రాలు వచ్చాయి.

ప్రస్తుతం "నూయింటి దేవుడు" చిత్రములో బ్లాక్ గెటప్‌లోనూ, "తెలుగువాడు" (జైఆంధ్రా— జై తెలంగాణా), 'నుంచిలోజు "అమ్మాయిలు జాగ్రత్త" "విస్మనాటి కలలు' చిత్రాల్లో విభిన్న పాత్రలను పోషిస్తోంది. తానొక తారగా రూపొందడం డాక్టర్ అయిన తన సిస్టర్ ప్రోత్సాహం, ప్రోద్బలమే కారణం అంటుంది వాణి.

"చదువు-సంస్కారం" యూనిట్‌తో ఇష్టాగోష్టి

విజయవాడ, ఫిబ్రవరి 18 : "చదువు—సంస్కారం" చిత్ర నిర్మాత, దర్శకుడు, కళాకారులు 'సాంకేతికనిపుణులతో విస్తృతాదుంత్రం స్థానిక నటరాజ్ హోటల్‌లో ఇష్టాగోష్టి సమావేశం జరిగింది. ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు, తారకరామా ఫిలిమ్స్ వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి చదువు—సంస్కారం చిత్ర నిర్మాత రాఘవ, దర్శకుడు రాజశ్రీ, నటీనటులు సురందా భార్గవి, సత్యనారాయణ, రంగనాథ్, గువ్వాడి, గిరిబాబు, సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు ప్రభృతులతోపాటు, ప్రపంచ తెలుగుసభల వయోవృద్ధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే సందర్భంగా ఇక్కడకు వచ్చిన ఇతర ప్రముఖ తారాగణం కూడా హాజరయ్యారు. కృష్ణ, వాణిశ్రీ, జమున, విజయనిర్మల, రాజసులోచన, సి.ఎస్. రావు, మిక్కిలినేని, రాజబాబు ఇంకా పలువురు నటీనటులు, పాండేలిక నివుణులతో ఈ సమావేశం కళకళలాడింది.

తారకరామా సిస్టర్స్‌కు చెందిన శ్రీ ఎం. శీతారామారావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి. కుటుంబరావు తారలను పరిచయం చేశారు.

ప్రయోజనాత్మకమైన చదువు—సంస్కారం చిత్రాన్ని నిర్మించిన రాఘవకు, చిత్రంలోని కళాకారులకు శ్రీ వీరాజీ, రెంటాల ప్రభృతి పక్షులు అభినందన లందజేశారు.

చలనచిత్ర రంగం తరపున ప్రముఖ దర్శకుడు సి.ఎస్.రావు, నటుడు సత్యనారాయణ, నటీనటుల జమున ప్రభృతులు తమ ప్రసంగాలలో అనేకరకాల ప్రేక్షకుల అభిరుచిని, దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్రాలు తీయడం జరుగుతుందని సేర్కొంటూ, చిత్ర రంగంలోని సాధక బాధకాలను వివరించారు. సద్విమర్శలు చేయాలని విమర్శకులను వారు కోరారు.

"అమృత వాణి"

నా పేరు అమృత. నేను నూతనమైన 'విశాఖ పుత్రుల' వారి. "పయనం— నునుపులు" చిత్రములో హీరోయిన్‌గా నటిస్తున్నాడు. అంది యీ ఫొటో తార.

తమిళ అసలు పేరు వాణి. వూరు చెన్నై. "అయ్యారి సీతారామరాజు" "నాగభైరవ", "ప్రేమ వ్యూహం" లాంటి పెక్కు నాటకాలలో నటించి నటనానుభవం సంపాయించింది. "నాగభైరవ" లోని పాత్రకు జగ్గయ్య ప్రశంస లందుకుంది.

"అభిమానవంతులు" చిత్రం ద్వారా తెర ప్రవేశం చేసింది. అదిలోనే మహానటుడు యస్వీరంగారావు గారి దీవెనలందుకుంది. భరత నాట్యం బాగా వచ్చు. కథకలీ, వెస్టర్న్‌నృత్యాల్లో మాంచి ప్రవేశం వుంది. అన్ని హంగులు వున్నాయి కాబట్టే వెంట వెంటనే చిత్రాలు వచ్చాయి.

ప్రస్తుతం "నూయింటి దేవుడు" చిత్రములో బ్లాక్ గెటప్‌లోనూ, "తెలుగువాడు" (జైఆంధ్రా— జై తెలంగాణా), 'నుంచిలోజు "అమ్మాయిలు జాగ్రత్త" "విస్మనాటి కలలు' చిత్రాల్లో విభిన్న పాత్రలను పోషిస్తోంది. తానొక తారగా రూపొందడం డాక్టర్ అయిన తన సిస్టర్ ప్రోత్సాహం, ప్రోద్బలమే కారణం అంటుంది వాణి.

"చదువు-సంస్కారం" యూనిట్‌తో ఇష్టాగోష్టి

విజయవాడ, ఫిబ్రవరి 18 : "చదువు—సంస్కారం" చిత్ర నిర్మాత, దర్శకుడు, కళాకారులు 'సాంకేతికనిపుణులతో విస్తృతాదుంత్రం స్థానిక నటరాజ్ హోటల్‌లో ఇష్టాగోష్టి సమావేశం జరిగింది. ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు, తారకరామా ఫిలిమ్స్ వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి చదువు—సంస్కారం చిత్ర నిర్మాత రాఘవ, దర్శకుడు రాజశ్రీ, నటీనటులు సురందా భార్గవి, స

ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత: షేక్ అబ్దుల్లా వివరణ

కొచ్చిన్, ఫిబ్రవరి 18 : అవినీతి నిర్మూలించి, మొత్తం దేశంలో సామాజికమైన, లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిజం వ్యవస్థ ప్రతిబింబించేట్టు చేయటం తాను కాశ్మీర్‌లో అధికారం చేపట్టడంలో నిజ వాస్తవ ఉద్దేశమని షేక్ అబ్దుల్లా అన్నారు.

శ్రీఅబ్దుల్లా ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, అవినీతి నిర్మూలన తన ప్రథమ లక్ష్యం కాగలదని అన్నారు.

ఆక్రమిత కాశ్మీర్ సమస్యను ఏ విధంగా పరిష్కరించ గోరుతున్నారు ? రాష్ట్రంలో సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ఎంత కాలం పడుతుందని విలేఖరులు ప్రశ్నించారు.

షేక్ దానికి సమాధానమిస్తూ, ఏదైనా చేసేముందు తాను చాలా ఆలోచించవలసి వున్నదన్నారు. అయితే ప్రజల ఆమోదం పొందడం మొదటి పని అని, ఇది జనాన్యాసేకరణ ద్వారానే జరగనక్కరలేదని, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన, నిష్పాక్షికమైన ఎన్నికలద్వారా ఇది జరగవచ్చునని ఆయన అన్నారు. దానిని గురించి ఆయన వివరిస్తూ ప్రస్తుతం ఎన్నికలలో ధన ప్రభావం అధికంగా వుంటోందని, ఎన్నికల సంస్కరణలను కోరడం సమర్థనీయమేనని అన్నారు.

మరొక ప్రశ్నకు షేక్ సమాధానమిస్తూ శ్రీ జయప్రకాశ్ సిద్ధాంతాలతో ఎవరూ ఏకీభవించకుండా వుండజాలరని, కాని వాటిని ఏ విధంగా సాధించాలన్నది సమస్య అని, బహుశా జయప్రకాశ్ నిస్పృహచెంది, ప్రస్తుత పద్ధతులకు స్వస్తి పలుకుకొని వుండవచ్చునని అన్నారు.

ఏ రు కాంగ్రెస్‌లో చేరుతారా ? అన్న ప్రశ్నకు షేక్ బదులు చెబుతూ, రాష్ట్రంలోని మూడుప్రాంతాల్లోను సమానమైన పలుకుబడివుండి, లౌకిక, ప్రజాస్వామ్య సోషలిజం సిద్ధాంతాలపై ఆధారపడివున్న పార్టీలో తాను చేరతానని అన్నారు.

—:o:—

మద్రాసు బొంబాయి మధ్య ఎయిర్ మెయిల్ సర్వీసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : మద్రాసు—బొంబాయి మధ్య ఏప్రిల్ 1 నుండి రాత్రి వేళ ఎయిర్‌మెయిల్ సర్వీసును నడపాలని ఇండియన్‌ఎయిర్‌లైన్స్ ఆలోచిస్తున్నది.

బొంబాయినుండి మద్రాసుకు ఒకటి, ఢిల్లీనుండి బొంబాయికి ఒకటి ఎయిర్ మెయిల్ సర్వీసు నడిపి పేరుకుపోయిన బ్యాలన్స్‌ను తరలించాలని ఎయిర్ లైన్స్‌సంస్థ నిర్ణయించింది

—:o:—

తమిళనాడులో సి.ఐ.టి.యు ఆందోళన

తిరువిరావల్లి, ఫిబ్రవరి 18 : మార్చి 3వ తేదీన కార్మికులు, రైతుల సంఘీభావ దినాన్ని జరపాలని, మార్చి 16వ తేదీన కోర్కెల దినం జరపాలని సి. ఐ. టీ. యు. తమిళనాడు విభాగం నిర్ణయించింది.

ఫిబ్రవరి 15, 16 తేదీలలో నెల్లికుప్పంలో యీ కార్మిక సంఘం రాష్ట్ర మండలి జరిపిన సమావేశంలో యీ నిర్ణయం తీసుకున్నారు.

తమిళనాడులో ప్రస్తుతం నెలకొన్న తీవ్ర దుర్విపక్ష స్థితి విషయమై సహాయానికి తగినంత నిధులు కేటాయించనందుకు కెంద్రప్రభుత్వాన్ని సి. ఐ. టి. యు. తీవ్రంగా విమర్శించింది

తిరుపతి ప్రమాదం మృతుల సంఖ్య పెరుగుదల

తిరుమల, ఫిబ్రవరి 18 : వెల్లూరు జిల్లా యూరగర్‌కు చెందిన బోగయ్య తిరుపతిఘాట్‌రోడ్డువద్ద నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో మరణించారు మొత్తం మరణించినవారిసంఖ్య 5.

పోలీసు డ్యూటీ మాజిస్ట్రేటు శ్రీ యం. వాసుదేవరెడ్డి ప్రాథమిక దర్యాప్తు జరిపారు. డ్రయివరు నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు వేయేసి రూపాయల చొప్పున దేవస్థానంవారు సహాయం మంజూరు చేశారు. తీవ్రంగాగాయపడినవారికొక్కొక్కరికి రు.500 మంజూరు చేశారు. సామాన్యమైన గాయాలు తగిలినవారికి రు. 200 చొప్పున మంజూరు చేశారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో సలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రమాదం జరిగిన రెండవ ఘాట్ రోడ్డు దేవస్థానంవారు బస్సులు రాకపోకలు నిలుపుదల చేశారు.

అమెరికాలో నిరుద్యోగ సమస్య

న్యూయార్క్, ఫిబ్రవరి 18: అమెరికాలో ఆర్థిక మాంద్యం కారణంగా, గత మూడు సంవత్సరాలలోను ఎన్నడూ లేనంత హెచ్చుగా నిరుద్యోగుల సంఖ్య పెరిగింది.

ఇక్కడ యీ విషయమై గణాంక వివరాలను వెల్లడించారు. జనవరిలో నిరుద్యోగుల శాతం 8.2 శాతం అంతకుముందు ఏడాదిలో వున్న రేటు కన్నా 0.1 శాతం ఎక్కువ. సంఖ్యలో చెప్పాలంటే, 930 వేల మంది పని లేకుండా వున్నారు. వీరందరూ దేశం అంతటా సంబంధించిన నిరుద్యోగ భీమా పథకం క్రింద స్వల్ప సహాయంకై ప్రయత్నిస్తున్నారు. జనవరి నెలకి సంబంధించిన యీ అంకెల వివరాలు రెండవ యుద్ధం తర్వాత ఆయా రంగాలలో ఏర్పడిన ఆర్థిక మాంద్యాల స్థాయికంటే ఇప్పటి మాంద్యం తీవ్రతరం అనే భయం ధ్రువపడుతోంది.

ఈ గణాంక వివరాలు ఇటు రేడియోయూనియన్‌లకు, పార్టీ ప్రభుత్వానికి కూడా దిగ్భ్రాంతి కలిగించేవిగా వున్నవి.

పరిస్థితిని జాగ్రత్తగా ప్రభుత్వం గమనించి, అత్యవసరమైన, విరుగుడు చర్యలు గైకొనగలదని నిన్న అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

నిర్మాణ సంబంధమైన ప్రాజెక్టులకు, దేశం అంతకీ చెందిన తదితర కార్యక్రమాలకు హెచ్చు నిధులు విడుదల చేసి ఉపాధి అవకాశాలు పెంచాలన్నది చర్చించబడిన విరుగుడు చర్యలలో ఒకటిని ఆయన పేర్కొన్నారు.

—:o:—

కావేరీపై కర్నాటక్ వైఖరి : ఎం. పి. లకు అర్సు వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : కావేరీ నదీ జలాల పంపిణీ పై కావేరీ నదిలోయసంస్థ ఏర్పాటుపై తాము అనుసరించిన వైఖరిని గురించి కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ అర్సు నిన్న తమ రాష్ట్ర ఎం. పి.లకు వివరించారు.

పోయినసారాం చివర తమిళనాడు కేరళ ముఖ్యమంత్రులతో ఢిల్లీలో జరిపిన చర్చలను గురించి వివరించవలసిందిగా కర్నాటక ఎం.పి.ల బృందం కోరగా భయన వారికి వికదీకరించారు.

కేంద్ర వ్యవసాయం ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కేసారదాశ్ సింగ్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, ఈ నెల 15 న న్యూఢిల్లీలో కావేరి జలాల సమస్యపై చర్చలు జరిపినప్పటి దృశ్యం.

విజయవాడ - సికింద్రాబాద్‌ల మధ్య రైల్వే మైక్రోవేవ్

విజయవాడ, ఫిబ్రవరి 18 : విజయవాడ సికింద్రాబాద్ మధ్య వివిధ రైల్వే స్టేషన్‌లు యార్డులకు పటిష్టమైన కమ్యూనికేషన్ లక్ష్యి నెలకొల్పిన మైక్రోవేవ్‌కు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రాజన్ నేడు యిచ్చట ప్రారంభోత్సవం చేశారు.

66 లక్షల రూపాయల ఖర్చుతో యీ మైక్రోవేవ్ ఏర్పాటు అయింది. దక్షిణ మధ్య రైల్వేలో అన్నిప్రాంతాల మధ్య మైక్రోవేవ్ ఏర్పాటుకు 3.5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. విజయవాడ—సికింద్రాబాద్‌ల మధ్య యిప్పుడు పూర్తయిన మైక్రోవేవ్ యంత్రాంగంలో 13 లక్షల ఖర్చు జపాన్ నుండి తెప్పించిన రేడియో పరికరాలు తప్పులన్నీ అన్నీమన దేశంలో తయారు అయినట్లు యీ యంత్రాంగాన్ని విలేఖరులకు చూపించిన రైల్వే అధికారులు చెప్పారు.

3 సంవత్సరాల క్రితం యీ మైక్రోవేవ్ యంత్రాంగం నిర్మాణం ప్రారంభమయినట్లు ఖాజీపేట, జగ్గయ్యపేట, డోర్నకల్, బోంగీర్, రఘునాథపల్లి కేసముద్రం లలో మైక్రోవేవ్ కేంద్రాలు నిర్మితమైనట్లు అధికారులు వివరించారు.

—:o:—

బెంగుళూరు, ఫిబ్రవరి 18 : కర్నాటక కాలేజీ ఉపాధ్యాయ సంఘంవారు యు. జి. సి. వేతనాలు, ప్రయివేటు సంస్థలలో చెక్కుల ద్వారా వేతనాల చెల్లింపు కోరుతూ విధాన సౌధం ముందు ధర్నా సాగించారు.

అంతర్జాతీయ బుద్ధసోదర సంస్థ, హిమాచల్ ప్రదేశ్ భూకంపం బాధితుల కోసం విరాళంగా యిచ్చిన 100 ఉన్ని దుప్పట్లను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి అందజేస్తున్న దృశ్యం.

1980 కి నూనె విషయమై స్వయం సమృద్ధి సాధన

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : గత సంవత్సర కాలంలో భారతదేశంలో నూనె త్రవ్వకం కార్యక్రమం బాగా జరిగిందనీ, తీరప్రాంతంలో నూనె త్రవ్వకం విజయవంతమైతే 1980 ప్రారంభం నాటికి భారతదేశం నూనెలో స్వయం సమృద్ధి సాధించగలదని భారత నూనె సహజ వాయువు సంస్థ అధ్యక్షుడు శ్రీ భాను ప్రసాద్ అన్నారు.

1975 పాలిటెక్స్ మూడవ జాతీయ సమావేశంలో శ్రీ ప్రసాద్ మొన్న ప్రసంగిస్తూ, ఇతర సహజ సంపదలవలెనే నూనె గూడా శాశ్వత సంపదగా వుండజాలదని అన్నారు. అందుచేత ఇంధనం విషయంలో పొదుపుగా వ్యవహరిస్తూ దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసుకొనాలని ఆయన వివరించారు.

రవాణా, పరిశ్రమలు, ఇతర రంగాలలో ఇంధనం వినియోగం విషయమై అతి జాగ్రత్తగా వుండాలని, మునిత పరిశీలన జరగాలని గూడా ఆయన సూచించారు.

—:o:—

జమ్మూ-కాశ్మీర్ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఈనెల 23 న సమావేశం

జమ్మూ, ఫిబ్రవరి 18 : జమ్మూ—కాశ్మీర్ శాసనసభ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఫిబ్రవరి 23న సమావేశమై షేక్ అబ్దుల్లాను నాయకునిగా ఎన్నుకుంటుంది.

ఎన్నిక ఏకగ్రీవం కావచ్చునని కాంగ్రెస్ వర్గాలవారు చెప్పారు.

రాష్ట్ర ఉభయ శాసనసభల్లోని కాంగ్రెసుకు 92 మంది సభ్యులు ఉన్నారు. శాసనసభలో 62 మంది శాసనమండలిలో 30 మంది కాంగ్రెసు సభ్యులు ఉన్నారు.

1971 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన సయ్యద్ మీర్ ఖాసిం ఫిబ్రవరి 23న పదవినుంచి వైదొలుగుతారు. ముఖ్యమంత్రిగా షేక్ అబ్దుల్లా కొత్త మంత్రులుగా ఏర్పాటు ముగుస్తారు ఫిబ్రవరి 24న పదవీ ప్రమాణస్వీకారం చేస్తారు.

—:o:—

బియ్యం ధరలు పెరుగుదల: జనసంఘ విమర్శ

పెదన, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ అవక తవక విధానంవల్ల బియ్యంధరలు పెరుగుతున్నారుని జిల్లా జన సంఘం అధ్యక్షులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఇక్కడ జనసంఘం ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

శ్రీ పెద్దిరెడ్డి వెంకట్రావు తెలి పద్ధతిని విమర్శించారు. శ్రీ కొలుతుల నాగేంద్రం వందన సమర్పణ చేశారు.

—:o:—

గుంతకల్లులో చౌక బియ్యం

గుంతకల్లు, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ చౌకదుకాణాలలో ఈ నెల యిక్కడ ఎల్. ఐ. సి. బి కార్డుకు అయిదు కిలోంబియ్యం, కార్డుకు ఒకటి—మూడు కిలోల చొప్పున యిస్తున్నారు. ప్రతికార్డుకు కిలో గోధుమలు యిస్తున్నారు. మూడు కిలోల చక్కెర యిచ్చి వారికి బియ్యం యివ్వడం లేదు. కొన్ని దుకాణాలలో కంట్రోలు వస్త్రాలు సబ్సిడీ కూడా యిస్తున్నారు. బియ్యం దొరకనికార్డు దారులు ఆందోళన చెందు తున్నారని కార్మిక నాయకుడు శ్రీ కె. పీరన్న తెలియ జేస్తున్నారు. ప్రతికార్డుకు నెలకు 30కిలోల బియ్యం యిప్పించాలని ఆయన కోరుతున్నారు.

సయ్యద్ అబ్దుల్లా బుఖారీ విడుదలకు ఖురేషి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : బహావుద్దీన్ నాయుడు ఇమామ్ సయ్యద్ అబ్దుల్లా బుఖారీ "ప్రజలకు సేవచేయడానికి ఇచ్ఛిన హామీ దృష్ట్యా అయనను వెంటనే విడుదల చేయాలని రైల్వేశాఖ మంత్రి మహమ్మద్ షాబ్‌ఖురేషి నిన్న సూచించారు.

ఢిల్లీ హాకీహార్డుకు నాయుడు ఇమామ్‌కు మధ్యగల వివాదాలను పరిష్కరించేందుకు శ్రీ ఖురేషి పరిష్కర్తగా నియమితులైన వెంటనే టిహార్ జైలుకు వెళ్లి సయ్యద్ అబ్దుల్లాను కలుసుకున్నారు. నగరంలో శాంతి భద్రతలను కాపాడడంలో అధికారులకు తోడ్పడడానికి సయ్యద్ బుఖారీ నిజంగా ఇష్టపడుతున్నారని తనకు నమ్మకం కలిగిందని శ్రీ ఖురేషి నిన్న సాయంత్రం పత్రికా విలేఖరులకు చెప్పారు.

"నాయుడు ఇమామ్‌ను విడుదల చేయాలన్న తమ సూచనను పరిశీలించవలసిందని ప్రధాని విలేఖరుల గోష్ఠిని హాజరైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కిషన్ చందు శ్రీ ఖురేషి పేర్కొన్నారు. ఉద్రిక్తపూరితంగా వున్న జామామసీదు ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితి పునరుద్ధరించబడగలదని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఖురేషి చేసిన సూచన దృష్ట్యా ఢిల్లీ పాలక సంస్థ ఈ వ్యవహారాన్ని పునః పరిశీలించి, త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని శ్రీ కిషన్‌చంద్ పత్రికా విలేఖరులకుచెప్పారు.

యు. పి. లో అమ్మకం పన్ను పెంపు : పెక్కు పట్టణాలలో బంద్

లక్నో, ఫిబ్రవరి 18 : అమ్మకం పన్ను పెంపకం, అవినీతి, అధిక ధరలకు నిరసన తెల్పేందుకు ఉత్తర ప్రదేశ్ వర్తక సమాజ్ పిలుపును పురస్కరించుకొని రాష్ట్రంలోని పెక్కు పట్టణాలలో వర్తక సంస్థలు నిన్న పూర్తి 'బంద్' పాటించారు.

అయితే రోజ్లపై రాకపోకలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, సినిమాలు హామూలు ప్రకారం కొనసాగాయి. వారణాసిలో మాత్రం మేటనీఆటలు రద్దుచేశారు.

మీర్జాపూర్, మొరాదాబాద్, కాన్పూర్, వారణాసి, ఘజియాబాద్, జాన్‌పూర్, బల్లియా పట్టణాలలో మార్కెట్లు దుకాణాలు, వర్తక సంస్థలు మూసివేయబడినట్లు వార్తలు అందాయి.

అల్లాహాబాద్‌లో ధాన్యం మార్కెట్ మూసివేయబడింది. అయితే హోటళ్లు మాత్రం తెరచే ఉంచారు.

—:o:—

నిర్వరామంగా 6 గంటలు విద్యుత్ సరఫరా

తిరుమల, ఫిబ్రవరి 18 : రోజు మొత్తం మీద విడవకుండా ఆరు గంటలు విద్యుత్ సరఫరా చేసే విధంగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధికారులకు ఉత్తర్వులు యిచ్చారు. చిత్తూరు జిల్లా రైతులు కరెంటు సప్లయి విషయమై ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. రోజుకు మొత్తం మీద ఆరు గంటలు విద్యుత్ సప్లయిచేస్తున్నా అది ప్రస్తుతం మూడు పర్యాయాలుగా యిస్తున్నారు.

ముఖ్యమంత్రి విమానంలో ఇక్కడకు వచ్చారు. జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీ, పరిషత్ అధ్యక్షుడు శ్రీ రామస్వామిరెడ్డి, శాసన సభ్యులు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

భూమిశిస్తు వసూలు వాయిదా వేయాలని కొందరు రైతులు కోరారు. కాలవస్తి తాలూకాను ప్రభుత్వ లెవీనుంచి మినహాయించాలని కూడా కోరారు. వర్షాభావంవల్ల నాట్లుజరుగని ప్రాంతంలో పిచ్చకణను విని యోగించి భూమిశిస్తువసూలు వాయిదా చేయవలసిందిగా కరక్టరును ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుపతిలో మరి 13 రిగ్ బావులు త్రవ్వడానికి అనుమతి యిచ్చారు. ఖర్చు భరించవలసిందిగా దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుని కోరారు.

అంతర్జాతీయ యోగవిద్యా కేంద్రం నెలకొల్పనున్న స్థలాన్ని ముఖ్యమంత్రి చూచారు. ముఖ్యమంత్రితోటల పురపాలక సంఘాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు కూడా వచ్చారు.

ఎక్సైజ్ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి కూడా వచ్చారు. (స్వ.వి.)

—:o:—

కాశ్మీర్ విలీనం అబ్దుల్లా స్పష్టీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 18 : భారతతో కాశ్మీర్ విలీనం తిరుగులేనిది, మార్పుకానిది అని కాశ్మీర్ నాయకులు శ్రీ షేక్ అబ్దుల్లా ఈనెల 12 న ఇక్కడికి వచ్చిన సందర్భంగా ప్రకటించారు.

తను అభిప్రాయం, ఈ విషయం రాజ్యాంగం ఏర్పడినప్పుడే పరిష్కారం అయిపోయింది అని కూడా ఆయన పేర్కొన్నారు.

"ఈ ప్రశ్నని ఇప్పుడు ఎందుకు తిరుగతోడాలో నాకు అర్థం కాదు" అన్నారు.

విలేఖరుల ప్రశ్నలకి ఆయన జవాబులిచ్చారు.

కొందరు అంటున్నట్లుగా, విలీనం ఇప్పటికీ తేల్చవలసిన సమస్య అని అనటం సరి కాదు అని ఆయన అన్నారు.

కాశ్మీర్ రెండు భాగాలు కలిసిపోయే అవకాశం గురించి అడగ్గా "నేను జ్యోతిష్కుడిని కాదు. అది పరిస్థితులపై ఆధారపడి వుంటుంది" అన్నారు.

ఏకీకరణ గురించి మాటాడే ముందు, పాక్ ఆక్రమిత భాగాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు.

భారత్ అధీనంలో వున్న కాశ్మీర్ ప్రాంతంలో తాను హర్తాల్ జరిగేట్లు చేస్తానని పాక్ ప్రధాని భుట్టో బెదిరింపు నేపి నట్లు వచ్చిన వార్తను, ఆ బెదిరింపును ఆయనదృష్టికితేగా "ఇట్టి స్వల్ప విషయాలకు మనం చలించరాదు" అన్నారు.

శ్రీ భుట్టోను మీరు కలుసుకుంటారా ? అని అడగ్గా, ఆ విషయమైన హక్కు భారత ప్రధానికి చెందినది అన్నారు. రెండు దేశాల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తేవడంలో తమ సేవలు ప్రయోజనకరం అయే పక్షంలో, తాను తోడ్పడుటకు సంసిద్ధమే అని షేక్ పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో అధికారాన్ని ఎప్పుడు స్వీకరిస్తున్నారు ? అని అడగా ఫిబ్రవరి 24న (కొన్ని పత్రికల్లో వచ్చినట్లుగా) కావచ్చునని అన్నారు.

యు. పి. మంత్రివర్గం విస్తరణ

లక్నో, ఫిబ్రవరి 18: ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది మంది కొత్త మంత్రుల నియామకంతో మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్త వారందరు క్యాబినెట్ హోదా గలవారు గవర్నర్ డా. మర్రిచెన్నారెడ్డి మొన్న ప్రమాణ స్వీకారం చేయించారు.

కొత్త మంత్రులు: శ్రీ జగదీశ్‌శరణ్ అగర్వాల్ (స్థానిక పరిపాలన, హుదుసింగ్) శ్రీ వీరేంద్రవర్మ (వ్యవసాయం) శ్రీ నారాయణ సింగ్ (సహకారం) శ్రీమతి మొహ్సిన్‌కిద్వాని (హరిజన, సాంఘిక సంక్షేమం) శ్రీ అంబర్ రజ్వీ (వేపిక్, సాంకేతిక విద్య) శ్రీ ప్రభు నారాయణసింగ్ (ఆరోగ్యం) శ్రీ ఎన్. పి. సింగ్ (పబ్లిక్ వర్క్స్), డా. చరణ్‌సింగ్ (ఎక్సైజ్) శ్రీ లోకపతి త్రిపాఠి (టూరిజం), క్రీడలు), అందరు క్యాబినెట్ హోదా గలవారే.

శ్రీ లజ్జీ శంకర్ యాదవ్ పార్టుపోలియో లేని మంత్రిగా ఉంటారు. పి. సి. సి. అధ్యక్షులు కూడా మంత్రిగా నియమితులవుతారు.

శ్రీ రాజ్‌నారాయణ్ ఢిల్లీ ఆగమనం : నిరాహారదీక్ష విరమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: లక్నో జైలులో నుంచి విడుదలచేయబడిన మీరాట్ బి. ఎల్. డి. నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్, ఎం.పి. మొన్న సాయంకాలం ఇక్కడకు వచ్చారు.

పైజాబాద్ జైల్లో తమ పార్టీ కార్యకర్తలపై జరుపబడిన అఘాయిత్యం గురించి బాగా తెలియవచ్చేట్లు చేసేందుకు ఆరు రోజులు సాగించిన నిరాహారదీక్షను శ్రీ రాజ్‌నారాయన్ విరమించారు. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ విజ్ఞప్తి మేరకు నిరశన దీక్షను ఆయన విరమించారు.

ఆఫ్ఘనిస్తాన్‌కు పాక్ హెచ్చరిక

రావల్పిండి, ఫిబ్రవరి 18 : పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడాన్ని ఆఫ్ఘనిస్తాన్ ఆపివేయని పక్షంలో పాకిస్తాన్ ప్రతీకార చర్య తీసుకోవలసి వుంటుందని అంతరంగిక వ్యవహారాల మంత్రి అబ్దుల్ క్యయామ్‌ఖాన్ నిన్న హెచ్చరించారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వపాలన విధిస్తూ ప్రకటన జారీచేసిన అనంతరం పెషావర్‌లో పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై హెచ్చరిక చేశారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో విద్రోహ చర్యలకు ఆఫ్ఘనిస్తాన్ మద్దతు ఇస్తున్నదని ఆయన ఆరోపించారు. ఆఫ్గన్ జోక్యాన్ని పాకిస్తాన్ సహించబోదని విద్రోహ చర్యలన్నింటిని ప్రభుత్వం అణచివేయగలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి చేయబోదని, కాని ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణ జరిపితే, తగు విధంగా బుద్ధి చెప్పగలదని ఆయన అన్నారు.

—:o:—

శ్రీమతి గాంధీతో డా. ఎ. ఆర్. మల్లిక్ వీడ్కోలు సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : భారతదేశంలో బంగ్లాదేశ్ హైకమిషనర్ పదవినుంచి విరమించుకొంటున్న డాక్టరు ఎ. ఆర్. మల్లిక్ ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో నిన్న వీడ్కోలు సమావేశం జరిపారు.

అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ మంత్రివర్గంలో ఇప్పుడు ఆర్థిక మంత్రిగా చేరిన డాక్టరు మల్లిక్ గౌరవార్థం భారత విదేశాంగ మంత్రి శ్రీవై. బి. చవాన్ నిన్న విందు ఇచ్చారు.

డాక్టరు మల్లిక్ ఫిబ్రవరి 11 న ఇక్కడకు వచ్చారు. దేశం ఛాకారు బయలుదేరి వెడుతున్నారు.

మే 5వ తేదీ నుండి బదరీనాథుని దర్శనానికి వీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : యాత్రికులు దర్శనం చేసుకోగలిగేందుకు బదరీనాథ్ దేవాలయాన్ని మే 5 వ తేదీనుంచి తెరచి ఉంచుతున్నట్లు హెలికాప్టర్‌కు చెందిన ముఖ్య రాజ్ మోహనేంద్ర షా నిన్న తెలియజేశారు.

హిమాలయ పర్వతాలలో వున్న ఈ ఆలయం శీతాకాలం మూసివేయబడింది.

అబూధాబిలో చమురు ఉత్పత్తి తగ్గుదల

బీరూట్, ఫిబ్రవరి 18 : అబూధాబిలో చమురు ఉత్పత్తులు 40 శాతం తగ్గిపోయాయి. అందువల్ల ఎగుమతి చేసే ముడిచమురు ధరను బ్యారెల్‌కు 10 నుంచి 40 సెంట్ల వరకు తగ్గించడానికి నిర్ణయించినది.

అబూధాబిలో గత నెలలో ఉత్పత్తి రోజుకు 7 లక్షల బ్యారెల్స్ చొప్పున తగ్గిందని తెలియవచ్చింది.

—:o:—

ద.ఆఫ్రికాలో భారతీయులకు పరిమిత స్వపరిపాలన

కేప్‌టౌన్, ఫిబ్రవరి 18 : దక్షిణాఫ్రికాలో 750 వేలమంది భారతీయులున్నారు. 20 లక్షల మంది రంగు జాబులవారున్నారు. వీరు ఏర్పాటు చేసుకున్న మండలులను స్వపరిపాలనాధికారాలు ఇవ్వదలచామని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వ సంఘాలలో శ్వేత జాతీయులతోపాటు, ఈ రెండు మండలులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని దక్షిణాఫ్రికా ప్రధాని బి.ఎస్టర్ మంత్రివర్గం చర్చలలో పాల్గొనడానికి ఈ మండలుల ప్రతినిధులకు అవకాశం ఇవ్వబడుతుందని పార్లమెంటులో మాత్రం ప్రాతినిధ్యం ఇచ్చేది లేదని ఆయన చెప్పారు.

బానిసీయ మండలికి రంగు జాతుల మండలికి ఎన్నికలు జరగాలన్నారు.

—:o:—

షేక్ అబ్దుల్లాకు కాశ్మీర్ పి. సి. సి. అధ్యక్షుని అభినందనలు

జమ్మూ, ఫిబ్రవరి 18 : తాను కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కలవని షేక్‌అబ్దుల్లా నిన్న కోజికోడ్‌లో చేసిన ప్రకటనపట్ల జమ్మూ, కాశ్మీర్ ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్‌ఖాన్ హర్షం ప్రకటించారు.

షేక్ అబ్దుల్లా కాంగ్రెసు పార్టీలో చేరితే సంస్థ మరింత బలోపేతం కాగలదని ఇందువల్ల దేశంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులు అభివృద్ధి కాగలవని ఆయన అన్నారు.

షేక్‌అబ్దుల్లా నాయకత్వాన్ని తాము పూర్తిగా బలపరచ గలమన్నారు. అబ్దుల్లాకు ఆయన అభినందనలు తెలిపారు.

SFCI

STATE FARMS CORPORATION OF INDIA LTD.

(A Govt. of India Undertaking)

క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్లు, ఉద్యోగములు నింపుటకై భారత దేశంలో వివిధ ప్రాంతాలలో నెలకొల్పియున్న స్టేట్ కార్పొరేషన్ యొక్క సెంట్రల్ స్టేట్ ఫారములలో జీతం రు.425—700 స్కేలుపై నియమించబడుటకు దరఖాస్తులు కోరడమైనది. ఈ క్రింది అర్హతలు, అనుభవము వుండవలెను.

ప్లాంటు బ్రీడింగ్‌లో ఎం.ఎస్.సి. అగ్రికల్చర్‌డిగ్రీతోబాటు కనీసం 6 నెలలు ప్రత్యక్ష అనుభవము లేదా 6 నెలలు పరిశోధనానుభవము వుండవలెను.

గరిష్ఠ వయోపరిమితి:— 30 సంవత్సరములు.

ఎన్నికైన అభ్యర్థులు భారతదేశం ఎన్నుకొనిన నియమింపబడుదురు. స్టెనోలో రెండు సెడ్యూలు తెగలకు, 1 మాజీ సైనికులకు రేటా యించబడినవి.

వయసు, అర్హతలు, అనుభవము, ప్రస్తుత వేతనము, మూల వేతనము వగైరా వివరములతోనూ, అటెస్టుచేసిన సర్టిఫికేట్ కాపీలను, మరియు రు 5—00 (సె.కు / సె.తె.వి అభ్యర్థులు రు 1—25)లు ఏలినగల క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ఎ జతపర్చి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారికి ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపు దాఖలు చేయవలెను.

షే. కులములు / షే. తెగల అభ్యర్థులకు, మాజీ సైనికులకు అవసరమగు వయో పరిమితి సడలింపు అనుమతించబడును. ఇప్పటికే ఉద్యోగంలో వుంటున్నవారు తమ పై అధికార్ల ద్వారా దరఖాస్తు చేయవలెను.

16/48, MALCHA MARG, CHANAKYAPURI, NEW DELHI-110021

వైద్య నిపుణులరాక!

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరమ బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్ వి. రాజన్

గారు ఆర్. ఎం. పి. (ఇండి) (ఎస్. ఎం. పి) క్రింది కెంద్రములకు ప్రతి నెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నవామేహం, ఆస్తమా, చర్మరోగములు, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖంలేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు.

సంప్రదించుటకు ఫీజు రు. 3—00

ఫిబ్రవరి19	హైదరాబాదు	—	తాజ

ఫిబ్రవరి 21 ఉదయం ఆటలతో విడుదల!

శత్రుఘ్న సిన్హా-నవీన్ నిశ్చల్ తో...

భవియా

కలర్

సంగీతం R.D. బర్మన్

నవరంగ్ మూవీస్ వారిది

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

సాజిష్

Saajish

సాజిష్

అనురాధ పిక్చర్స్



ఫిబ్రవరి 28 విడుదల!

నీతకు మనస్సిచ్చాను
వివాహం చేసుకుంటానని
వాగ్దానం కూడా చేశాను,
కాని విదేశాలనుండి
తిరిగి వచ్చేసరికి
మా నాన్న మరో వివాహం
నిర్ణయించాడు,
తర్వాత నీత ఒక నరకకూపంలో
పతితగా కనిపించింది,
యిప్పుడు నా కర్తవ్యం ఏమిటి?

తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పించు ధృవ చిత్రం

చిన్ననాటి కలలు

దర్శకత్వం: టి. లెనిన్ బాబు B.Sc. నిర్మాతలు: టి. భరద్వాజ్ B.E. ఇయల్ రెడ్డి M.B.B.S

ఆత్మీయ లక్ష్మి పిరింస్ సమర్పించు అమరజీవి పుట్టపర్తి నారాయణాచార్యుల అమర కావ్యానికి అనుసృష్టి పిల్లల సినిమా

ఆంజనేయునిపై అంత ప్రేమగల శ్రీరాముడు.... అతనిపై యుద్ధం ఎందుకు ప్రకటించాడు? చూడండి!

పేరు పేరునా ఇంతమందిని అభినందించావు! నిన్నే నమ్ముకున్న వాడు నిరంతరం నిన్నే నేలించు కుంటున్న హనుమనే విస్మరించావు!

నారదా! హనుమనాకు ఆత్మతుడు కాడు! నా బలిష్ఠ ప్రాణం! హనుమను అభినందించడం ఆత్మస్తుతే అవుతుంది!

శ్రీ లక్ష్మీనారాయణ ఫిల్మ్స్

శ్రీ రామాంజనేయ యుద్ధం

అంతులేని మాతృ ప్రేమతో శ్రీకృష్ణుడినే తనవాడిగా చేసుకున్న యశోద గాథ....

తప్పక చూడండి!

యశోద కృష్ణ

నవరంగ్

21-2-75 నుండి విజయవాడ...అలంకార్ లో

ప్రతి తాలూకాకు సూపర్ బజార్: శాసనసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ప్రతి తాలూకాకు సూపర్‌బజార్ నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినదని, అందుకు ఇంచుమించు కోటి రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేస్తున్నట్లు ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వ సహకారం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు శాసనసభ ఉదయం జరిగిన సమావేశంలో చెప్పారు.

శ్రీసుల జి. సత్యలింగయ్య (కమ్యూనిస్టు) లడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, సూపర్ బజార్‌లు తాలూకాస్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని అన్నారు. 1974—75 సంవత్సరంలో ఇందుకు రు. 10 లక్షలు కేటాయించబడిన విషయం మంత్రి చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది సూపర్ బజార్‌లు వున్నాయని లక్ష జనాభాగల పట్టణాలలో వినియోగదారుల సహకార స్టోర్సులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

పౌర వినియోగదారుల సహకార స్టోర్సులకు ప్రజలు వాటాధనం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం తమవంతు ఇవ్వడంలేదని శ్రీమతి డి. ఇందిర (ఇం) ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ సంతు ధనం కూడా ఇచ్చే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

హైదరాబాద్ సూపర్‌బజార్ గత ఏడాది 60 వేల రూపాయలు లాభం ఆర్జించినదని శ్రీ సయ్యద్ హుజేర్ ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. చార్మినార్ బ్రాంచి మూసివేసినప్పుడు తెలుసుకుంటామని శ్రీ సుబ్బారావు తెలిపారు.

—:o:—

పార్టీలో ఐకమత్యం: బొంబాయి యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 18: జయప్రకాశ్ నారాయణ నాయకత్వాన బిహార్‌లో సాగుతున్న ఉద్యమం దేశంలో అనావశ్యకమైనది, గందరగోళానికి మాత్రమే దారి తీయగలదని ఫాసిస్టు శక్తులు దీనిపట్ల బలపడగలవని బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెస్ సంఘం అభిప్రాయపడింది.

బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెస్ జాతీయ విద్యాసంఘంలో బొంబాయిలోని శాఖ ఆధ్వర్యంలో ఒక తీర్మానం ఆమోదిస్తూ జయప్రకాశ్ ఆందోళన మూలంగా ఉత్పన్నమయిన సమస్యను ఎదుర్కోవడానికి పార్టీలో పూర్తి ఐక్యత వుండాలని, 1971, 1972 ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని తెలిపారు. ఈ తీర్మానాన్ని పత్రికలకు విడుదలచేశారు

కాడ్‌బరీ ఫ్రై పాఠశాలల ఆటల పోటీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: కాడ్‌బరీ ఫ్రై వారు నిర్వహించిన రెండు రోజుల ఆటల పోటీలు (ఫైనల్స్)కు కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రారంభం చేశారు. 175 నుండికి పైగా ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొన్నారు.

లోగడ రికార్డులను పెక్కింటిని ఈ పోటీలలో అధిగమించడం జరిగింది టీ పరాంపియన్‌షిప్ ట్రాఫీ మద్రాసు జట్టు 124 పాయింట్లతో గెలుచుకుంది. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా జట్లు క్రమంగా 81, 64, 37 పాయింట్లు సంపాదించారు.

సీనియర్ బాలురలో మద్రాసుకు చెందిన జె. అల్లాముతై ఉత్తమ క్రీడాకారుడుగా ఎన్నికైనారు. సీనియర్ బాలికలలో బొంబాయికి చెందిన కుమారి సబ్రూసిదూనేస్ ఉత్తమ క్రీడాకారిణిగాను జూనియర్‌లలో పాండిచేరి పాండ్యన్ బాలురలోనూ, సీడాడిల్వా బాలికలలోను ఉత్తమ క్రీడాకారులుగా నిర్ణయించబడినారు.

భారత్‌లో అధ్యక్ష పద్ధతి పాలన: శీలభద్రయాజి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18: అఖిలభారత స్వతంత్ర్యదినోత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ శీలభద్రయాజి నిన్న ఉదయం గాంధీ జ్ఞాన మందిరంలో మాట్లాడుతూ, అంగ్ల దేశాలవలె ప్రధాని ప్రమేయ ఇందిరాగాంధి ప్రభుత్వము పరిపాలనము, రాజ్యాంగాన్ని మార్చి సమ్మతాధ్యక్షపాలన ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్థిక స్వరాజ్య సాధనకు, రెండు రోజులు జరుగుతున్న గోష్ఠికి ఆయన అధ్యక్షత వహించారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయన్ మిరవాడ, అభిప్రాయ నిరోధక శక్తులతో చేతులుకలిపి, ప్రజాస్వామ్యానికి ప్రమాదం అనే నినాదాన్ని లేవదీసి, అభ్యుదయ నిరోధకులుగా పరిణమించారని శ్రీ యాజి విమర్శించారు. కమ్యూనిస్టులు కాంగ్రెసులో కలిసి పోవాలని ఆయన కోరారు.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు స్వాతంత్ర్యదినోత్సవ ఆర్థిక స్వరాజ్య సాధనకు ప్రభుత్వంలో సహకరించి కృషి చేయడానికి నడుముకట్టడం సంతోషకరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి వారు తోడ్పడాలన్నారు.

శ్రీ వి. హెచ్. దేశాయ్ స్వాగతం చెప్పారు.

—:o:—

చిత్రంలోని బుర్కినాఫాసోలోని ప్రాంతంలో శుక్రవారం ప్రార్థనల అనంతరం అల్లర్లు చెలరేగి ఘాతకులు ఒక దుకాణానికి నిప్పంటించడం జరిగింది ఆ సందర్భంగా గాయపడిన ఒక వ్యక్తిని పోలీసులు వెనుకకుపోతున్న దృశ్యం

డబ్బు సప్లయి తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ప్రజలలో డబ్బు చెలామణి తగ్గినట్టు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు. 1974 జనవరి 31 నుంచి మార్చి 31 నాటికి ప్రజలలో డబ్బు చెలామణి రు. 337 కోట్లు (అనగా 3.1 శాతం) పెరిగిందని, గత ఏడాది అదే కాలంలో పెరుగుదల రు. 960 కోట్లు (అనగా 10.2 శాతం) అని వివరించారు.

గత జూలైలో ద్రవ్యోల్బణం నివారణ చర్యలు ఫలితం చేయడంతో 1974 జూలై 26 నుంచి జనవరి 31 నాటికి ప్రజలలో డబ్బు సప్లయి రు. 96 కోట్లు తగ్గింది.

ఈ మధ్య తీసుకున్న మరి కొన్ని చర్యల ఫలితాలను కూడా ప్రభుత్వం రిజర్వు బ్యాంకి కూడా నిరంతరం గమనిస్తూ వుందని కొత్తగా రూపొందుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణ అవసరమైన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకొన గలదని కూడా శ్రీ అన్నేశ్వర ప్రసాద్‌సింహ్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 1975 జనవరి 31 నాటికి రిజర్వు బ్యాంకికి చెందిన విదేశీమారకం నిల్వలు (బంగారం, ఎస్. డి. ఆర్.లు, అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి తీసుకున్న మొత్తాలు కూడా చేర్చినవుడు) రు. 524 కోట్లకు తగ్గినట్టు కూడా శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

నూనెలు, రసాయనిక ఎరువులు తదితర వస్తువుల ధరలు బాగా పెరగడంవల్లను ఆహార ధాన్యాల దిగుమతి అవసరాలు పెరగడంవల్లను దిగుమతులకు జరగవలసిన చెల్లింపులు అధికంగా వున్నందున నిల్వలు తగ్గినవని కూడా మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

విదేశీ వాణిజ్యంలో 1974 ఏప్రిల్ నుంచి నవంబరు వరకు రు. 424.5 కోట్లు కొరత ఏర్పడినట్లు టీప్యూటీ వాణిజ్య మంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ రాజ్యసభలో శ్రీ గణేష్‌లాల్‌మాలి ప్రశ్నకు సమాధానంగా చెల్లడించారు.

—:o:—

అదాయం పన్ను దాడులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: 1974 అక్టోబరు —డిశంబరు మధ్య అదాయంపన్ను అధికారులు 992 దాడులు దేశం మొత్తం మీద జరపాలని రు. 420 లక్షల కిమ్మతుగల ఆస్తులు పట్టుకున్నారని నేడు రాజ్యసభలో అర్థికశాఖలో మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చెల్లడించారు.

రాష్ట్రాలచే అధికంగా నిధుల సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఈ ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రణాళికకు బడ్జెటు నిధులు రు. 227 కోట్లు సేకరించవలసి వుండగా రాష్ట్రాలు రు. 358 కోట్లు వరకు సేకరించినట్టు అంచనాలన్న తెలియవచ్చినట్టు అర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెల్లడించారు.

—:o:—

వెండి, బంగారం ధరలు

		ఫిబ్రవరి 18:
బొంబాయి మార్కెట్		
వెండి రెడి	రు.	1065—00
బంగారం	రు.	544—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడి	రు.	1055—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1080—00
„ 10 గ్రా.	రు.	11—20

మద్రాసులో సచివాలయ ఉద్యోగుల ప్రదర్శన

మద్రాసు, ఫిబ్రవరి 18: క్రమశిక్షణ చర్య తీసుకుంటామని ప్రభుత్వం రెండవ సారి హెచ్చరిక చేసినప్పటికీ, తమిళనాడు ప్రభుత్వ సచివాలయ ఉద్యోగులు, మొన్న భోజన విరామ సమయంలో ఆఫీసుల వెలుపలకు వచ్చి ప్రదర్శన జరిపారు.

కేంద్ర డి. ఏ. సు లమకుకూడా యివ్వాలని, తమ యూనియన్‌ను గుర్తించాలని కోరుతూ నినాదాలు చేశారు.

ముగ్గురు ఉద్యోగులపై గల సస్పెన్షన్ ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించాలని కూడా వారు కోరారు.

ప్రదర్శకులపై చర్యలు తీసుకునే విషయం పరిశీలనలో లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో చెప్పారు.

కలసికట్టుగా పశ్చిమాసియా సమస్య పరిష్కార కృషి

— అమెరికా — రష్యాల ప్రకటన

జనీవా, ఫిబ్రవరి 18: అమెరికా—సోవియట్ యూనియన్‌ల మధ్య సంబంధాలను మెరుగు పరచు మనేందుకు చర్యలు కొనసాగించాలని, పశ్చిమాసియా సమస్యను పరిష్కార సాధనకు సంయుక్తంగా కృషి చేయాలన్న కోర నిర్ణయాన్ని ఉభయులేశాలు వ్యక్తం చేశాయి.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్, సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికోలు రెండు రోజులపాటు జరిపిన చర్చల అనంతరం మైనడిసంయుక్త ప్రకటనలో, కీలక అణ్వస్త్రాల పరిమితికి ఈ ఏడాది తగిన ఒప్పందకుదుర్చుకునేందుకు ఈ రెండు అగ్రరాజ్యాలు తీవ్ర కృషిని కొనసాగించగలవని పేర్కొనబడింది.

ఉభయదేశాలు విదేశాంగమంత్రులుదాదాపు 9 గంటలపాటు జరిపిన చర్చలలో పశ్చిమాసియా సమస్యను గురించి సవిస్తారంగా తమ దృష్టిని కేంద్రీకరించారు.

అక్కడ నెలకొనివున్న ప్రమాదకర పరిస్థితులపట్ల ఉభయ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆ ప్రాంతంలో న్యాయమైన, సుస్థిర శాంతి సాధనకుగాను కీలక సమస్యల పరిష్కారానికి అన్నివిధాలా కృషి చేయాలన్న తమ ఉద్దేశ్యాన్ని పునరుద్ఘాటించారు.

ఇజ్రాయిల్—అరబ్ దేశాలు యుద్ధ విరమణ చేయాలని, న్యాయమైన, సుస్థిర శాంతి సాధనకు సంప్రతింపులు ప్రారంభించాలని కోరుతూ 1973 అక్టోబరులో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన పరిష్కార ప్రణాళికను తక్షణం అమలుపరచాలని ఈ సంయుక్త ప్రకటన కోరింది.

పాలస్తీనా ప్రజల సహజ హక్కులకు సంబంధించి ప్రజలందరి న్యాయమైన ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని, అన్ని దేశాలు స్వతంత్రంగా మనగలిగే హక్కునిచ్చే సరైన నిధానంగా ఈ పరిష్కారం వుండాలని కూడా వీరు సూచించారు.

జెనీవా సభ: సాదత్ వివరణ

కైరో, ఫిబ్రవరి 18: సినాయ్ నుంచి ఇజ్రాయిల్ పాక్షిక ఉపసంహరణ విషయమూ యాసెర్ జెనీవా సమావేశ ఏర్పాటుకు దోహదం చేసే చర్య కాగలదని, అంతేకాని దానికి ప్రత్యామ్నాయం కాకూడదని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్ అన్నారు.

ప్రస్తుతం కైరోలో జరుగుతున్న అరబ్ దేశాల సమాచార శాఖా మంత్రుల సమావేశంలో శ్రీ సాదత్ పై ప్రకటన చేశారని ఈజిప్టు సమాచార శాఖా మంత్రి శ్రీ అహ్మద్ కమాల్ చెప్పారు.

"మేము జెనీవా వెడుతున్నాము" అన్నిపక్షాలవారు సమానే శమిష్టలరు. దేనికి ఆమోదించే ఏ చర్య అయినా జెనీవా మహాసభకు దోహదం చేసేదే కాని, దానికి ప్రత్యామ్నాయం కాబోదు" అని శ్రీ సాదత్ అన్నారు.

ఓ. పి. అగర్వాల్
ఇంద్రజాల ప్రదర్శన గుంటూరు
వెరైటీ ఎమ్యూజ్‌మెంట్సు పార్కులో
ఆఖరి రోజు 20—2—75
చీరాల మునిసిపల్ ఆడిటోరియంలో 22-2-75 నుండి ప్రారంభం.
రోజు సాయంత్రం 6.30 గంటలకు.

జామా
సూపర్ బ్రాండ్ ఇన్‌హేలర్
ZAMA
ఆలస్పై దగ్గు జలుబు నెప్పులకు
ఆయిల్ సోపా
మద్రాసు-3 బొంబాయి-16. మొదలైనవాటికి

వినిమయ ధరల సూచి తగ్గుదల: సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: 1974 అక్టోబరు మూడు నెలలకాలంలో వినిమయదారుల ధరల సూచి తగ్గినదని, 1974—75 లో ద్రవ్య సరఫరా పెరుగుదల మందకొడిగా జరిగిందని, 1974 ఏప్రిల్‌నుంచి డిసెంబర్ వరకుగల కాలంలో ప్రభుత్వరంగం ఉత్పత్తి 12.5 శాతం పెరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు తెలిపారు.

రాజ్యసభలో శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ, 1974 సెప్టెంబర్ 21 లో అంతమయిన వారంలో తోకు ధరల సూచి 330.4 కు చేరగా, 1975 ఫిబ్రవరి 1 లో అంతమయిన వారంలో అది 313.8 వుందని ఆయన అన్నారు. వినిమయదారుల ధరల సూచి 1974 అక్టోబరులో 335 వుండగా అది 1974 డిసెంబరులో 326 కు తగ్గిపోయిందని ఆయన తెలిపారు. కనీసపు వినిమయదారుకు నిష్పక్షపాతంగా కొంత ఉపశాంతి అనిపిస్తుటకీ, వినియోగదారుల యా సక్రమార్గం పట్టకుండా నిరోధించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని ఆయన వివరించారు.

శ్రీ ఎ. పి. సిన్హా ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రజల్లో చెలామణిలో వున్న డబ్బు 1974 ఏప్రిల్ 1 వ తేది, 1975 జనవరి 31 వ తేది మధ్య 337 కోట్ల రూపాయలమేరకు (3.1 శాతం) పెరిగిందని, కాగా గడచిన సంవత్సరం ఇదేకాలంలో యీ పెరుగుదల 960 కోట్ల రూపాయలు (10.2 శాతం) వున్నదని ఆర్థిక మంత్రి చెప్పారు.

గడచిన జూలైనుంచి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా ధరల స్థాయి స్థిరీకరణలో కొంత విజయం సాధ్యమయిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. 1974 ఆగస్టు నూనెగింజల్లో విద్యుత్ ఉత్పత్తి, రైల్వే రవాణా కూడా పెరిగాయని ఆయనన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో అధ్యక్షుడు పూర్తి స్థాయిలో పెరుగుదలేగం పెరుగుతుందని ఆయన చెప్పారు.

జైపూర్ సంస్థాన భవనాలపై ఆదాయం పన్ను అధికార్ల దాడి

జైపూర్, ఫిబ్రవరి 18: జైపూర్ మాజీ సంస్థానాధీశులకి చెందిన మూడు స్థలాల్లో క్రితం వారం ఆదాయం పన్ను అధికారులు దాడి చేయటం జరిగినది.

ఈ దాడి ఇంకా జరుగుతుంది. అనగా కొనసాగించబడుతుంది అని ఆదాయపు పన్ను అధికారులు, భద్రత సేవ్కొన్నారు.

నగదుపట్టు రెక్కలు తుర్చింపటానికి (టర్నోవర్) సంబంధించి ఈ దాడి నిర్వహించబడుతున్నదని అధికార్లు వివరించారు.

బ్రిటన్—రష్యా మైత్రి ఒప్పందం

మాస్కో, ఫిబ్రవరి 18: రష్యా, బ్రిటన్ మధ్య సన్నిహిత సంబంధాలను పునరుద్ధరించడానికి మిషయమై కుదిరిన ఒప్పందంమీద నేడు సంతకాలు జరుగుతాయని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ మొన్న ఇక్కడ చెప్పారు.

విల్సన్ నిన్న టెలివిజన్‌లో మాట్లాడుతూ, యూరప్‌లో సుస్థిరశాంతిసాధనకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవలసి వుందని ఇందునిమిత్తం బ్రిటన్, రష్యాలుసన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోడానికి అంగీకరించినవని తెలిపారు.

మీరు గోదావరి జిల్లా మరియు పశ్చిమ గోదావరి జిల్లాల నివాసులకు శుభవార్త!....

ఈ క్రింది చిత్రములు మా పంపిణీ సంస్థలో వున్నవని తెలియజేయుటకు సంతసించుచున్నాము!

బంగారు తిమ్మరాజు..... టి. కొత్తపల్లి..... వెంకటేశ్వర
అవ్వయ్యార్..... నిధానంతం..... పద్మశ్రీ
వరలక్ష్మీవ్రతం..... ఆరవల్లి..... శ్రీనివాస
బంగారు తిమ్మరాజు కొత్తపేట.....
నవగ్రహ పూజా మహిమ
మదనకామరాజు కథ
శ్రీకృష్ణ రాయబారము
ఆలు మగలు
అంతులేని హంతకుడు

పద్మశ్రీ నటరత్న N.T. రామారావు నటించిన కుటుంబ గౌరవం

కొంతకాలు రాజునాల నటించిన నువ్వా? నేనా?

పద్మశ్రీ నటరత్న N.T. రామారావు నటించిన గౌరవ మహత్యం

ప్రొపయిటర్స్. కర్నిభవ వెంకటరెడ్డి, వెలగల భర్గకృష్ణారెడ్డి, అకులు

DEVI

మీ ఆదరాభిమానాలకు కోరి శ్రీవెంకటేశ్వర ఫిల్మ్స్ విజయటాకీస్ వద్ద తాడేపల్లిగూడెం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

Spencer's
PRESENTS:
THE CONNOISSEUR'S CHOICE
CELLAR 117
-the only matured malt whisky



Spencer's has a long, proud tradition of dealing in only the very best. And one of the very best whiskies is Cellar 117, a truly great malt whisky. Mature Cellar 117 is as good as imported whiskies. It's the whisky of connoisseurs, the choice of Spencer's.
Mellow Cellar 117 is available throughout India from Spencer's.

Marketed by:
SPENCER & CO. LTD.
153, Mount Road, Madras-600002.

SC.2351